

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 16, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## నరేష్‌రెడ్డి మృతి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు

-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

16వ పేజీలో...



# యథేచ్ఛగా.. అక్రమ నిర్మాణాలు

- ఇరుకైన రోడ్డులో నిర్మిస్తున్న బడా భవనాలు
- టిఎస్‌బిపాస్ చట్టాన్ని తుంగలో తొక్కుతున్న యజమానులు
- పర్యవేక్షణకు ఇన్‌ఛార్జి సిపి దూరం
- యజమానులకు సహకరిస్తున్న స్థానిక నేతలు, బల్దియా అధికారులు
- అనుమతులు లేని నిర్మాణాలతో బల్దియాకు భారీగండి





**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో యథేచ్ఛగా బడా భవనాలపై అంతస్తులు అక్రమంగా నిర్మించి టిఎస్‌బిపాస్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారిపైనే కాకుండా పట్టుమని 10 ఫీట్ల గల్లీలో ఎత్తైన భవనాలు అనుమతులు ఒకలా, నిర్మాణాలు మరోలా చేపడుతున్నారు. నియమ నిబంధనలు పాటించకుండా సెట్‌బ్యాక్ లేకుండానే అక్రమ నిర్మాణాలను స్థానిక నేతలు, రాజకీయ నాయకుల అండదండలతో పాటు టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల అడ్డూఅదుపు లేకుండా నిర్మిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.

2 లో..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**కురవి,అక్టోబర్15,ప్రభాతవార్త:** సీజనల్ వ్యాదుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళ వారం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆశ్రమ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, బలపాల గ్రామం ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



16వ పేజీలో...

2 లో..



# వీడని చిక్కుముడులు

- తొలగని సమస్యలు
- అన్నదాతలకు తప్పని రుణమాఫీ తిప్పలు
- స్పష్టత ఇవ్వని అధికార యంత్రాంగం

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :**

రుణమాఫీ ప్రక్రియలో నెలకొన్న చిక్కుముడులు నెలలు గడుస్తున్నా తొలగిపోకపోతుండడంతో అనేకమంది రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి గ్రామీణ ప్రాంతాల్లో నెలకొంది. బ్యాంకర్ల చేసిన తప్పిదాల మూలంగా అన్నదాతలు నోటికాడికి అందే రుణమాఫీ నిధులను పొందకుండా పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గత మూడు మాసాల కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికి బ్యాంకు సిబ్బంది చేసిన పొరపాట్ల మూలంగా అనేకమంది రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులు అందని ద్రాక్షలా మారాయి. కేవైసీ నమోదులో తప్పులు నమోదు చేసినందున కుటుంబాలకు సంబంధం లేని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు కావడంతో

## పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



16వ పేజీలో...

## యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి..)

జిప్లస్ టుకు అనుమతులు తీసుకుని సెల్లార్లు తవ్వి ఏకంగా మూడు నుంచి ఐదు అంతస్తుల్లో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారి లేకపోవడం ఇన్‌ఛార్జి అధికారి పర్యవేక్షణకు బహుదూరంగా ఉండడం, అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై బల్దియాలో ఫిర్యాదులు అందినా సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

28వ డివిజన్ పరిధిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అనుమతులు లేకుండానే పరిమితికి మించి అంతస్తుల్లో భవనాలు నిర్మిస్తున్నారు. ఓ వైపు హైదరాబాద్‌లో ఎల్‌టిఎఫ్, బఫర్ జోన్ ప్రాంతాలతో పాటు అనేక అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తుంటే గ్రేటర్ వరంగల్ బల్దియా పెద్దలు, అధికారుల తీరుతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

### మున్సిపల్ ఆదాయానికి గండి

వరంగల్, హన్మకొండ, కాజీపేట చౌరస్తా రోడ్డులో గజానికి రూ. లక్షపైగా ఉంది. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో సుమారు 30 వేల పైగానే రేటు పలుకుతుంది. దీంతో అక్కడ స్థలాలున్న యజమానులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానిక నాయకులకు, సంబంధిత అధికారులకు ముడుపులు ముట్టజెప్పడంతో పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మున్సిపల్ పరిధిలో జిప్లస్ టు వరకే అనుమతులు ఇచ్చే అధికారం ఉంటుంది. అంతకు మించి అంతస్తులు నిర్మించాలంటే హెచ్‌ఎండిఏ అనుమతులు తప్పని సరి. కానీ కొందరు యజమానులు సెల్లార్లు తవ్వి మూడు నుంచి ఐదు అంతస్తుల వరకు నిర్మించిన టులెట్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. సెల్లార్‌లో పార్కింగ్‌గా చూపుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా తాళ్ల గొమ్మూరులో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 20లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఐటిసి సీఎస్‌ఆర్ ద్వారా సుమారు రూ.12లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ జెడ్పీటీసీ బట్ట విజయ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్యంపూడి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ మహిమూద్ ఖాన్, మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్ రావు, పాల్గొన్నారు.

# వీడని చిక్కుముడులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం నిర్దేశించిన రూ.2లక్షలకు పైన రుణం పరిమితి పెరిగినట్లు గణాంకాలు వెల్లడి కావడంతో మూడు విడతలల్లో మాఫీ చేసిన నిధులు కనీసం రూ.50వేల లోపు రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరని సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం తొలుత రూ.లక్ష, మలి విడత రూ.1.5లక్షలు, మూడవ విడత రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందిన రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులను విడుదల చేసే కార్యక్రమానికి నిధులను విడుదల చేసింది. ఇదిలా ఉండగా ... బ్యాంకు ఖాతాల్లో ఒక పేరు, రైతు పట్టాదారుపాస్ పుస్తకాల్లో మరో పేరు, ఆధార్‌కార్డు వివరాల్లో మరో పేరు ఉండడంతో రుణమాఫీ ప్రయోజనం రైతుల దరికి చేరలేదు. వాస్తవంగా బ్యాంకుల నుంచి రుణమాఫీ పొంది రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించే తరుణంలో కేవైసీ అబ్‌డేషన్ వివరాలను నమోదు చేయడంలో కంప్యూటర్ ఆపరేటర్‌లు చేసిన తప్పిదాలకు అనేకమంది రైతులు రుణమాఫీ జాబితాకు దూరమయ్యారు. ఇదిలా ఉండగా ... డిశంబర్ 09, 2023లోపు రూ.2లక్షలలోపు పంట రుణాలు పొందిన రైతులందరికి మాఫీ నిధులను జమ చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన రుణమాఫీ నిధులను విడుదల చేసే నాటికి పంట రుణాలు పొందిన అప్పు ఖాతాలు క్లోజ్ చేయకుండా ఉండాలనే నిబంధనలను వాణిజ్య బ్యాంకులు ముందు పెట్టడంతో తీసుకున్న రుణాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువు తరువాత తిరిగి చెల్లించిన రైతులకు మొండి చెయ్యే మిగిలింది. ఈ పరిస్థితి ప్రధానంగా వాణిజ్య బ్యాంకుల్లో నెలకొంది. కాగా ... 60 శాతం దాటి రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమకు నోచుకోకుండా పోవడంతో సాంకేతిక కారణాలతో రూ.2లక్షల లోపు ఆగిపోయిన రుణమాఫీ నిధుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు అవ్వడంతో నిత్యం అనేకమంది రైతులు గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతునే ఉన్నారు. వాస్తవంగా సాంకేతిక సమస్యలను అధిగమించి రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందిన రైతుల వివరాలను సేకరించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి రూ.2లక్షలకు పైన ఉన్న రైతు కుటుంబాల రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే తప్ప గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న గందరగోళ పరిస్థితులు ఇప్పట్లో తొలగిపోయే అవకాశాలు కనుచూపు మేర కనిపించడం లేదు.

ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు రుణాలు కలిగి ఉండి ప్రభుత్వం రుణమాఫీ నిధులు విడుదల చేసే నాటికి క్లోజ్ అయిన అప్పు ఖాతాల రైతుల నిధులను సైతం నేరుగా రైతుల సేవింగ్ ఖాతాలో జమ చేస్తే తప్ప ఉపశమనం కలగని వాతావరణం కనిపిస్తుంది.

ఇప్పటికైనా సాంకేతిక సమస్యల పరిష్కారానికి చెక్ పెట్టి ప్రభుత్వం నిర్దేశించిన లక్షల మేరకు రూ.2లక్షల మాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసి రైతు కుటుంబాలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎమ్మెల్సీ టీచర్‌ల ఎన్నికల ఓటర్ నమోదుపై అవగాహన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ టీచర్‌ల ఎన్నికల ఓటర్ నమోదుపై దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ అధ్యక్షతన పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్‌లకు అవగాహన ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్ రూల్స్, ఎల్‌జిబుల్ టీచర్స్, లెక్చరర్స్, గుర్తింపు తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 6వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని, సర్వీస్ సర్టిఫికేట్ ఫోటో, ఆధార్, ఎంప్లాయిక్ ఎపిక్ కార్డు, సెల్ నెంబర్‌తో పూర్తిగా ధరఖాస్తు ఫారాన్ని నింపి అందేలా చర్యలు చేపట్టాలని దుమ్ముగూడెం తహసిల్దార్ వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నమస్కారం బాగున్నారా...!! నేను మీ జిల్లా కలెక్టర్...!!

**ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా**

**ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తాం**

**సమస్యలు ఉంటే నేరుగా తనను కలెక్టరేట్‌లో వచ్చి కలవాలి**

**నగరంలోని పుట్‌వేర్‌షాప్, ఆటో స్టాండ్ వద్ద ఆగి వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

నమస్కారం బాగున్నారా, నేను మీ జిల్లా కలెక్టర్‌ని, ఎలా నడుస్తున్నది వ్యాపారం, ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆటో డ్రైవర్‌లు, పుట్‌వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు. ఖమ్మం బస్టాండ్‌కు ఆనుకొని, పాత్ఖాన వెళ్లే రోడ్డులో ఉన్న పుట్‌వేర్ షాప్‌లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళ్లి వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారి సంపాదన, కుటుంబపోషణ, పిల్లల చదువు నేపథ్యం మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషాతో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యాపార నిమిత్తం చెప్పుల స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు, దానికి పెట్టుబడి



ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారాలు చేసే వారి కోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అలాగే ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూలమీద ఆగి ఉన్న ఆటోస్టాండ్ వద్దకు వెళ్లి ఆటోడ్రైవర్‌లతో మాట్లాడారు. ఆటోడ్రైవర్‌లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు. కుటుంబ పోషణకు సరిపోతున్నాయా ఆటో సొంతదా, కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్‌గా మీరే మా వద్దకే వచ్చి మాకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం చాలా సంతోషంగా ఉందని ఆటో డ్రైవర్‌లు తెలిపి, నగరంలోని 3వేల వరకు ఆటోలు ఉంటాయని, ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఆటో అడ్డాలు పెంచాలని, వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఖమ్మం జిల్లాలో పనిచేసే మున్సిపల్ కార్మికులు, పంచాయితీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని, ఆటోడ్రైవర్‌లు ప్రతి సంవత్సరం ఆర్‌టిఓ దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే ఆటోడ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని, దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆటో అడ్డాల దగ్గర త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో చదువుతున్నారని తెలుపగా, గురుకులాల్లో, ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు, టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా, పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లకు రెగ్యులర్‌గా హాజరుకావాలని, ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటేనే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది, ఆటోడ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్‌లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్‌కు వచ్చి కలవాలని, సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## విలేకరులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :**

పినపాక నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పినపాక నియోజకవర్గ అధ్యక్షులు పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరులు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, యూనియన్ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు గనులు ఏర్పాటు చేయాలి

**మంత్రి పొంగులేటికి ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్త గనుల ఏర్పాటుకు, మణుగూరు ఓసీ, పీకేఓసీ గనుల విస్తరణకు అనుమతులు మంజూరు చేయాలని, మణుగూరు పట్టణ వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ నాయకులు అంగోతు మంగీలాల్, ఎం.హత్తిరాం, రమేష్, అనూష, అలివేలి, మేరి, లక్ష్మీ, నిర్మల, సుశీల, ఉపేంద్ర, శ్రీరాములు, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**-జంతు బలులతో భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఎక్కడాలేని ఇచ్చట ఆనవాయితీ**

**-స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీపురముగా, దేవస్థానం శ్రీనిలయంగా పిలవబడుతుంది**

**-అక్టోబర్16 నుండి 22వతేది వరకు వారంరోజుల పాటు పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం వైభవంగా జరుగనున్న బ్రహ్మోత్సవాలు**



గార్ల, అక్టోబర్15 ప్రభాతవార్త: కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వాసికెక్కిన గార్ల శ్రీవేటవెంకటేశ్వరస్వామికి ఈనెల 16వతేదీ నుండి 22వతేదీ వరకు వారం రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుటకు జిల్లా దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి ఆర్.సమత, ఆలయఅర్చకులు సన్నాహాలు చేశారు. గార్ల పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలోని మర్రిగూడెం సమీపంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామికి ప్రతిఏటా అశ్వీయుజ మాసంలో వారంరోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఎంతో అట్టహాసంగా జరుపడం ఆనవాయితీగా వస్తోంది. అమెరికాలో స్థిరపడిన మండల పరిధి రాపురం గ్రామానికి చెందిన దాత గోపాలరెడ్డి ప్రమీలరెడ్డి పుణ్యదంపతులు 1కోటి5లక్షలతో ఆలయఅభివృద్ధికి పాటుపడటమే కాక నూతన ధ్వజస్థంభ పున:ప్రతిష్టకు పూనుకోవడం ఆ శ్రీవేటవెంకన్నే మహిమగా దాతలు అదృష్టంగా భావిస్తున్నారు. ఆగమణ శాస్త్రబద్ధంగా ఆలయనిర్మాణం సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయంతోపాటు కళ్యాణమండపం, ఆలయ ప్రాంగణం, ప్రక్కనే వెలసిన శివాలయం, అంతా రంగు రంగులతో అలంకరించారు.

**స్వామివారి పురాణ చరిత్ర తెలుసుకుందాం:** స్వామివారి చరిత్ర ప్రకారం.... తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి స్వయంగా వేటమార్గాన ఈప్రాంతానికి విచ్చేసి అవతరించినట్లుగా పూర్వీకులు చెబుతుంటారు. నాడు స్వామి వేటకోసం వచ్చి చేతబూనిన ఆరు అడుగుల కత్తిని ఆలయానికి అభిముఖంగా ప్రతిష్టించబడి ఇక్కడే భక్తులు జంతు బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్రనలుమూలలా నుండి భక్తులు వస్తు కోరిన కోర్కెలు తీరినందుకు మొక్కులు తీర్చుకుని జాతర చేస్తున్నారు. సుందర మూర్తులైన శ్రీవెంకటేశ్వరస్వామితోపాటు శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలు భూపాల్ పట్టణంలోని ఒంటి మీసం తోటలో లభ్యంకాగా అక్కడ నుండి పోరుగు మండలమైన డోర్నకల్ సమీపం లోని అమ్మపాలెం గ్రామానికి చెందిన మల్లంగోపయ్య, మల్లంనరసయ్య లు గార్లకు తరలించి ఇక్కడ ప్రతిష్టించారు. నాటి నుండి నేటి వరకు వంశపార్యంగా అదే కుటుంబానికి చెందిన వారు స్వామివారి కళ్యాణానికి తలంబ్రాలు తీసుకొని వస్తారు. అంతేకాకుండా కళ్యాణం అనంతరం స్వామి వారు అమ్మపాలెం గ్రామంలోనే మూడు రోజులు గడుపుతాడు అందుకే అమ్మపాలెం గ్రామ అల్లుడుగా స్వామి వారిని చెప్పుకుంటారు. అంతేగాక ఈదేవాలయం ప్రాంగణంలో శివాలయం సహితం వెలసింది. శివకేశవులు వెలసిన పుణ్యక్షేత్రంగా తీరునాళ్ళ ఉత్సవాలను సంబరంగా జరుపుతారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడిగా ఆపదమొక్కులు తీర్చె గార్ల వేట వెంకటేశ్వరుడి చరిత్ర ప్రసిద్ది గాంచింది.

5వందల సంవత్సరాలకు పూర్వం ఈ ప్రాంతానికి చెందిన రామాయణం వంశానికి చెందిన వెంగళయ్య అనే చాత్తాద వైష్ణవుడు వెంకటేశ్వరస్వామి భక్తుడు కావడం నిత్యం స్వామివారిని స్మరించుకు ంటు ఉండేవాడని, వేటమార్గాన వచ్చిన స్వామి ఆయన భక్తిభావానికి మెచ్చి రాత్రిపూట కలలోకి వచ్చి ఇక్కడ తనకొక ఆలయాన్ని నిర్మించి నిత్యధూపదీప నైవేద్యాలతో ఆరాధించాలని ఆజ్ఞాపించాడు. ఈవిషయమై వెంగళయ్య గార్లకు చేరుకొని గ్రామపెద్దకు తెలుపగా పకపక నవ్వి నీకు స్వామి వారు కలలో కనబడి దర్శనమిచ్చి ఆలయం నిర్మించమని చెప్పాడని అవహేళన చేశాడని, మరుసటి రోజు ఆగ్రామ పెద్దకు స్వామివారు కలలో కనిపించి నాభక్తుడు వెంగళయ్యను అవమానిస్తావని వెండి బెత్తంతో గట్టిగా వీపుపై బాది నీకు ఇదే శిక్షని మాయమవుతాడు. తెల్లవారు జామునే గ్రామపెద్ద వెంగళయ్య కలసి విషయాన్ని తెలిపి మర్రిగూడెం వైపుగా ఇద్దరు బయలు దేరి నడుస్తుండగా మార్గ మద్యలో ఓశిలపై గోవు పాదం అచ్చు ప్రత్యక్షం కాగా అంతలోనే ఒక మహావెలుగులు చిమ్మి బండరాయి పగిలి స్వామివారి ప్రతిరూపం వెలుగులతో మెరిసి జువ్విచెట్టు దగ్గర శిలాగా మారి అవతరించినట్లు పురాణం తెలుపుతుంది. క్రీ.శ.1529 లో గ్రామపెద్దలు కలిసి దేవాలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. శివకేశవులు కొలువైన మర్రిగూడెం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో తిరుపతి బ్రహ్మోత్సవాలు అనంతరం ఇక్కడ బ్రహ్మోత్సవాలను సంప్రదాయంగా వైభవ ంగా నిర్వహించడం ఆనవాయితీ.

**బ్రహ్మోత్సవాలలో స్వామివారికి జరిపే నిత్యపూజా కార్యక్రమాలు:** 16న బుధవారం సాయంత్రం గం.6:30 లకు శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, ఋుత్విక్వరణము, మృత్స ంగ్రహనము, అంకుర్పారణము, ధ్వజాధివాసం, అగ్నిప్రతిష్ట జరుగును. 17నగురువారం ఉ.గం.6 నుండి గం.8:30ల వరకు నిత్యఆరాధన, అర్చనలు, సేవాకాలం, యాగశాలప్రవేశము, మూర్తికుంభ ఆవాసనం, జ్యోతిప్రజ్వలన, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ట, మూలమంత్ర, మూర్తిమంత్రహోమాలు, గరుడహోమం, గం.11లకు ధ్వజారోహణం, గరుధముద్ద, మద్యాహ్నం గం.1:00ల నుండి సా.గం.3ల వరకు స్వామివారి గరుధసేవలు తీయబడును.

**శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణోత్సవము:** 17వతేదిన గురువారం సాయంత్రం గం.4:00లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి తిరుకళ్యాణ మహోత్సవం ఆలయవంశపారంపర్య అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యుల బృందం అంగరంగవైభవంగా నిర్వహించబడును. అనాదిగా తరతరాల సాంప్రదాయాన్ని అనుసరించి అమ్మపాలెం గ్రామవాస్తవ్యులు మల్లం వారి వంశీకులు మల్లం వెంకటనారాయణ కమల దంపతులు అమ్మపాలెం గ్రామం గ్రామస్తుల తరుపున మెట్టెలు, మంగళసూత్రం, పట్టువస్త్రాలు, తలంబ్రాలు స్వామివారి కళ్యాణంనకు మేళతాళాలతో బయలుదేరి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీ.

18న శుక్రవారం ఉ.గం.8లకునిత్యహవన, బలిహరణము, సాయంత్రం శ్రీవిష్ణుసహస్రనామ పారాయణము, మూలమంత్ర, మూర్తిమంత్ర హోమములు. రాత్రిగం.8:05లకు హనుమంత వాహనసేవ. 19న శనివారం ఉ.గం.8:30లకు నిత్యహోమం, బలిహరణము, సాయంత్రం నిత్యహోమాలు, రా.గం.7:30లకు సదస్యం, గరుధవాహనసేవ, 20న ఆదివారం ఉ.గం.8లకు నిత్యఆరాధన, సేవాకాలం, నిత్యహోమం, బలిహరణము, మద్యాహ్నం గం.1:00ల నుండి సాయంత్రం గం.3:00ల వరకు స్వామివారి గరుధసేవ తీయబడును. తెప్పోత్సవము సాయంత్రం గం.4:05లకు, రాత్రి గం.8:05లకు హంస వాహనసేవ. 21న సోమవారం ఉ.గం.8:30లకు నిత్యహవనము, బలిహరణము, సా.గం.5:05లకు పార్వేట, అశ్వవాహనసేవ. రాత్రి గం.8:05లకు మహాపూర్ణాహుతి. 22న మంగళవారం ఉ.గం.8:05లకు దోపోత్సవం, గం.10:00లకు శ్రీచక్రస్నానము, సా.గం.6:15లకుద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగం, ద్వాదశసేవలు, ధ్వజారోహణ, ఏకాంతసేవ, పండిత సన్మానము, మహదాశీర్వచనము. 23నబుధవారం సాయంత్రం గం.4:00లకు ఉత్సవమూర్తులు గార్లకు తిరుగుప్రయాణం. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల, నలుమూలల నుండే గాక వరంగల్, నల్గొండ, హైదరాబాద్ ఇతర జిల్లాలకు చెందిన వందలాది మంది భక్తులు ఈబ్రహ్మోత్సవాలకు తరలివస్తారు. ఖమ్మం నుండి లింగాల, పొన్నేకల్లు, పుల్లూరు, వయా మర్రిగూడెం మీదుగా గార్లకు బస్సు సౌకర్యం కలదని, గార్ల నుండి మర్రిగూడెం దేవాలయం వరకు ఆటో వాహన సౌకర్యం కలదు. భక్తులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని కోరిన కోర్కెలు తీరిన మొక్కులను తీర్చుకొని గార్ల వేటవెంకటేశ్వరస్వామి కృపకు పాత్రులు కాగలరని దేవాదాయశాఖ, అర్చకులు కోరారు.

## ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు దొమ్మటి అనిత

నెక్కొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



నల్గొండలో జరిగిన ఖేలో ఇండియా సబ్ జూనియర్స్, జూనియర్ జాతీయ స్థాయి ఖోఖో ఖేలో ఇండియా లీగ్ 2004 ఎంపిక పోటీలలో సూరిపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న దొమ్మటి అనిత తమ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఖోఖో లీగ్ పోటీలకు ఎంపికైనట్లు సూరిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ భత్తుల పరమేశ్వర్ తెలిపారు. ఈ జాతీయ స్థాయి ఖేలో ఇండియా లీగ్ పోటీలు తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో అక్టోబర్ 16 నుండి అక్టోబర్ 18 వరకు జరుగుతాయని పీడీ సుజాత తెలిపారు. అనిత జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేటట్లుగా మంచి శిక్షణ ఇచ్చిన కోచ్ కోట రాంబాబుని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బత్తు పరమేశ్వర్ అభినందించారు. జాతీయ స్థాయి లీగ్ పోటీలకు ఎంపికైన అనిలను సూరిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, మాజీ ఎంపిటిసి మాదాటి శారద శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రజియా,ఉపాధ్యాయులు కిషన్‌రావు, శ్రీనివాస్, జోగయ్య, కుమారస్వామి, ప్రభాకర్, నాగేశ్వర్, శ్రీనివాస్, పండరీబాయి, జ్యోతి, రవి, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## సమీకృత గురుకుల పాఠశాలకు భూమిని పరిశీలించిన కలెక్టర్



ప్రభాతవార్త- సుబేదారి: హనుకొండ జిల్లా పరకాల మండలం రాజిపేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాలు 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్. కే.నారాయణ తహసీల్దార్ భాస్కర్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమీకృత గురుకుల పాఠశాల స్థలంతో పాటు రహదారి, ఇతర సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యారని, ఇందులో పరకాల నియోజకవర్గంల పరకాల మండలానికి ఒక స్కూలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాలు 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మానానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరుగనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, పరకాల మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి...పాడి రైతులకు ఆర్థిక భారం

**-టీకాల కోసం మండలంలో మూడు బృందాల ఏర్పాటు..**

**-రైతులు పశువులకు సకాలంలో వ్యాక్సినేషన్ చేపివ్వాలి....**

**-మహాదేవపూర్ పశువైద్యాధికారి డాక్టర్ రాజబాబు**



*మహాదేవపూర్(కాటారం), అక్టోబర్ 15, ప్రభాతవార్త*

పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు సకాలంలో టీకాలు వేయించుకోవాలని అక్టోబర్ 15వ తేది నుంచి నవంబర్ 15వ తేది వరకు మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు 5వ రౌండ్ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మహాదేవపూర్ పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాబు తెలిపారు.

**-గాలికుంటు లక్షణాలు..:** ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తమ పశువులకు వేయించుకోవాలి, లేని పక్షంలో వైరస్ వల్ల సోకే అంటువ్యాధి కావడంతో పశువులు ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధి సోకి మరణించే ప్రమాదం ఉంది. పాలిచ్చే గేదేలకు, ఆవులకు గాలికుంటు వ్యాధి సోకినట్లయితే పాలు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. సూడి కట్టిన పశువులు గాలి కుంటు వ్యాధి సోకినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఎద్దులు బలహీనంగా తయారై పనిచేసే సామర్థ్యం తగ్గిపోతుంది. 104 నుండి 106 డిగ్రీల జ్వరం ఉంటుంది. గిట్టల మధ్య పుండ్లు ఏర్పాడుతాయి. నోటిలోపల, నాలుక మీద, ముట్టే లోపల భాగంలో బొబ్బలు ఏర్పాడుతాయి. 24 గంటల్లోగా చిక్కిపోయి అల్సర్ కు గురవుతాయి. మేత మేయవు. చొంగ కారుస్తాయి. గిట్టల మధ్య పుండ్లు కారణంగా సరిగా నడవలేవు. ఒక్కొసారి పొదుగుపై కూడా బొబ్బలు రావడం వల్ల పొదుగువాపు వ్యాధి వస్తుంది. వ్యాధి సోకిన పశువుల పాలను తాగడం వల్ల దూడలు మరణిస్తాయి.

**-రైతుల్లో అవగాహన రాహిత్యం...:** వ్యాధి పీడిత పశువులకు ఏ విధంగా చికిత్సలు చేయించాలనే అవగాహన రైతుల్లో కొరవడింది. టీకా వేయిస్తే పాల దిగుబడి తగ్గిపోతుందని రైతుల్లో తప్పుడు అభిప్రాయం ఉంది. టీకా వేసిన తర్వాత రెండు రోజుల పాటు పశువులకు జ్వరం వస్తుంది. దాని వల్ల ఆహారం తీసుకోవు, దరిమిలా పాల దిగుబడి తగ్గిపోతుంది. ఈ కారణంవల్ల చాలా మంది రైతులు మందు వేయించడానికి ముందుకు రాకుండా, ఆఖరికి పశు సంపదనే పోగొట్టుకుంటున్నారు. వ్యాధి వ్యాపించిన తర్వాత చికిత్స చేయించడం కన్నా ముందస్తు చర్యలతో సమర్థంగా నివారించుకోవచ్చు.

**-గాలి కుంటు నివారణకు వ్యాక్సినేషన్..:** రైతులు గాలికుంటు వ్యాధి సోకిన పశువును సకాలంలో గుర్తించి మిగతా పశువులతో దూరంగా ఉంచాలి, వెంటనే పశువైద్యశాలకు తోలుకువచ్చి వైద్యం చేయించాలి. గాలికుంటు వ్యాధి రాకుండా ముందుస్తుగా టీకాలు వేస్తున్నాం కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. టీకాల కోసం మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేశాము. అన్నారం సెంటర్ పరిధిలోని గ్రామాలకు చెందిన పాడి రైతులు హరి నాయక్ (జేవిఓ, 9441596628) ను సంప్రదించాలని, సూరారం సెంటర్ పరిధిలోని వారు కళ్యాణ్ కుమార్ (ఎల్ఎస్ఏ, 9100268248), మహాదేవపూర్ కేంద్రానికి చెందిన రైతులు నాగభూషణం (వీఏ, 9441558754)ను సంప్రదించాలని తెలిపారు. మంగళవారం మొత్తం 626 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. అన్నారం గ్రామంలో 162 పశువులకు, సూరారం గ్రామంలో 249 పశువులకు, బ్రాహ్మణపల్లి గ్రామంలో 215 పశువులకు, టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, లావణ్య మరియు గోపాల మిత్ర రాజబాబు, గ్రామ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ సర్వే

*కాటారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల సర్వే శర వేగంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంగళవారం సర్వే బృందం పనులు మొదలు పెట్టింది. కాటారం మండలంలో కాటారం, కొత్తపల్లి గ్రామాల్లో మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్‌ఖాన్, నవ్యశ్రీ, పి. శ్రీనివాస్, నాగరాజు, రాజశేఖర్, వంశీకృష్ణ, గంగాధరన్, ప్రవీణ్, కుమారస్వామి, రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పేరుతో ప్రవేశ రుసుము వసూలు చేస్తే చర్యలు

**-మద్దులపల్లి పంచాయతీ కార్యదర్శి స్వాతి**

*కాళేశ్వరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పరిధిలో ఇసుక క్వారీల వద్ద కొంతమంది వ్యక్తులు లారీ డ్రైవర్ల నుండి ప్రవేశ రుసుము పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మద్దులపల్లి పంచాయతీ కార్యదర్శి స్వాతి గమనిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నడుస్తున్నటువంటి ఇసుక క్వారీల కాంటాల వద్ద డబ్బులు వసూలు చేస్తే గ్రామపంచాయతీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మద్దులపల్లి క్వారీలకు వచ్చే లారీ డ్రైవర్లు ఎవరికి రుసుము చెల్లించకూడదని తెలిపారు. గ్రామపంచాయతీ పేరుతో రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలో కార్యదర్శి స్వాతి తెలిపారు.

## మైనార్టీ గురుకులానికి యజమాని తాళం

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి యజమాని మంగళవారం తాళం వేశాడు. ప్రభుత్వం గత 15 నెలల నుండి భవనానికి అద్దె చెల్లించకపోవడంతో తాళం వేశాడు. చాలా కాలంగా అద్దె చెల్లించాలని మైనారిటీ శాఖ అధికారులకు కలెక్టర్కు విన్నవించిన ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో తాళం వేయాల్సి వచ్చిందని యజమాని నాగుల దేవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాటికి దసరా సెలవులు పూర్తి కావడంతో అధ్యాపకులు సిబ్బంది పాఠశాలకు రాగా పాఠశాలకు తాళం వేసి ఉండడంతో మధ్యాహ్నం వరకు బయటకు కూర్చోవలసి వచ్చింది. ఈ క్రమంలో ఆర్డీవో మంగీలాల్ భవన యజమానితో మాట్లాడి పెండింగ్ బకాయిలు ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో పాఠశాలకు వేసిన తాళం యజమాని తొలగించాడు.



# ప్రభుత్వ ఐటీఐలో 6వ దశ అడ్మిషన్లు

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఐటీఐ నందు కొత్తగ ప్రవేశపెట్టిన 6 అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులకు ఆరోవ దఫా అడ్మిషన్లు చేసుకోవచ్చని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎల్. జుమ్మా నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ హైదరాబాద్ వారు ఉత్తర్వుల మేరకు ఆగస్టు 2024 సెషన్ కొరకు కొత్తగా ప్రవేశపెట్టిన 6 కోర్సులలో శిక్షణ పొందడానికి భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐలో ఖాళీగా ఉన్న వాక్ ఇన్ ఇంటర్వ్యూ అడ్మిషన్లకు అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు కోరబడుతుందని ఐటీఐ తెలంగాణ. జీఓవి.ఇన్ దరఖాస్తు చేసుకునుటకు చివరి తేది 19.10.2024 ఉదయం 11 గంటల లోపు దరఖాస్తు చేసుకోగలరని ఇంటర్వ్యూ ద్వారా హాజరవడానికి ఈ నెల 15 నుంచి 19వ తేది వరకు భూపాలపల్లి గవర్నమెంట్ ఐటీఐ నందు సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.

## చేతులు కడుక్కోవడం ఎంత కీలకమో ప్రజల జీవితాలలో పరిశుభ్రత అంతే అవసరం

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక**

*కాటారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అక్టోబర్ 15న ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యా అధికారిణి డాక్టర్ మంతెన మౌనిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక ముఖ్యమైన నినాదంతో ముందుకొచ్చిందని, ఆ నినాదం పరిశుభ్రమైన చేతులు ఎందుకు ముఖ్యం అనే నినాధంతో ముందుకొచ్చిందని అన్నారు. దీని ప్రధాన ఉద్దేశం చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత ఆరోగ్యాన్ని కాపాడే ఒక సులభమైన శక్తివంతమైన చర్యను గుర్తు చేయడమేనని అన్నారు. వ్యక్తిగత స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో చేతులు కడుక్కోవడం ఎంత కీలకమో ప్రజల జీవితాలలో పరిశుభ్రత ఎంత అవసరమో తెలియజేస్తుందన్నారు. కోవిడ్-19 వ్యాధి వలన చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యతను ముందుకు తెచ్చిందని, చేతులు కడుక్కోవడం వంటి సులభమైన చర్యలు ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నియంత్రించడంలో కీలకమైన సాధనంగా మారాలన్నారు. చేతులు కడుక్కోవడం అంటే కేవలం వ్యక్తిగత పరిశుభ్రత మాత్రమే కాదు అది సమాజం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడే ముఖ్యమైన చర్య అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ గీత, సీహెచ్ఓ నిర్మల, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఒడిపిలవంచ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య ఆరోగ్య శిబిరంలో ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరియు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు ప్రబలవని, ఇంటి చుట్టూ మురికి నీటి గుంటలు ఉన్నట్లయితే వాటిలో దోమలు పుట్టి పెరుగుతాయని, ఇంటి చుట్టూ మురికి నీటి గుంటలను పూడ్చివేయాలని, దోమతెరలు వాడాలని, జెట్ బిల్లలు వాడాలన్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని, ప్రజలు ప్రతి శుక్రవారం, మంగళవారం విధిగా డ్రైడే నిర్వహించి జర సర్వే కూడా చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ తిరుపతి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎంలు పద్మావతి, శ్యామల, అరుణ, ఆశ కార్యకర్త, ప్రజలు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

ప్రభాతవార్త- సుబేదారి:



జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టపేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సీపీఐ, వ్యవసాయ మార్కెటింగ్, తూనికలు, కొలతలు, పోలీస్ రవాణా తదితర శాఖల అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లుల యాజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంతో మంది పత్తి రైతులు ఉన్నారు. ఎంత విస్తీర్ణంలో పత్తి సాగు అయ్యింది. గతంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తయా, ఆయా శాఖల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ తదితర వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తి వస్తుందని, కానీ వస్తున్న పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉంటుందని, నవంబర్ మొదటి వారంలో నుండి అయితే రైతుల నుండి అధిక శాతం పత్తి వస్తుందని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల మూడో వారం నుండి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి సందేహాల నివృతి కోసం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, సిపిఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంపీఐ వేణుగోపాల్, ఇతర శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లులు యజమానులు పాల్గొన్నారు.




## విజ్ఞానగని భారతరత్న డా.ఏపీజీ అబ్దుల్ కలాం

**-మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ**

**హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున డా.ఏపీజీ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా కలాం చిత్రపటానికి మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆయన కీర్తి అజరామరం కలాం సేవలు ఈ దేశం మరవదు అణు ఆయుధ రూపకల్పనలో, క్షిపణుల తయారీలో ఆయన కృషి ప్రపంచానికే మార్గదర్శమైంది. ఆయన జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపిన మహనీయుడు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, ఈ దేశ పౌరుడిగా ఆయన జీవన విధానం ఎంతో మందికి ఆదర్శమని అన్నారు. వారి జీవన ప్రస్థానం ఎందరికో స్పూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, బాబురావు, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, రవీందర్‌రావు, జానకీ రాములు, రామ్మూర్తి, మాలకుమ్మరి పరుశురాములు, మహమూద్, గబ్బెట శ్రీనివాస్, రాజు, ఖలీల్, వీరు, విజయ్, యాకుబ్, రఘుగౌడ్‌ఖాన్, మహేష్, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆర్టీసి కార్మికుల గోసవినండి

**-సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజ్ఞప్తి**

ప్రభాతవార్త- బాలసముద్రం:



చీటికి మాటికి చిన్న, చిన్న తప్పులకి సస్పెన్షన్లు, రిమూవల్స్ అయిన వందలాదిమంది ఆర్టీసి కార్మికుల గోస పట్టించుకోండి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ తీన్మాన్ మల్లన్న విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి తెలంగాణ రావడానికి ప్రధాన పాత్ర పోషించిన ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలని తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిని కోరారు. వారికి ఉద్యోగ భద్రత లేక యూనియన్లు లేక అనేక మంది కార్మికులు అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్‌కి గురయ్యారని, ఇంకా అనేక మంది ఇప్పటికి అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్ అవుతూ అధికారుల వేధింపులకు గురువుతున్నారని వారి గోస పట్టించుకొని వారి సమస్యలు పరిష్కరించాలని తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రిని కోరారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారి తరుపున పోరాటం చేస్తానని ఆర్టీసి కార్మికులకు హామి ఇచ్చారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారి తరుపున పోరాటం చేస్తానని తనని కలిసి ఆర్టీసి కార్మికులకు తీన్మార్ మల్లన్న హామి ఇచ్చారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా జూనియర్ ఖోఖో సెలక్షన్

ప్రభాతవార్త- సుబేదారి:

ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జవహర్‌లాల్ స్టేడియం నందు ఉమ్మడి వరంగల్ జిల్లా జూనియర్ బాలబాలికల ఖోఖో ఎంపికలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయి. ఆసక్తి గల ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో క్రీడాకారులు, క్రీడాకారిణీలు, ఆధార్‌కార్డు, పుట్టిన తేది దృవీకరణ పత్రములు, తీసుకొని స్టేడియంలో ఖోఖో కోచ్ రాజారపు రమేష్‌ని సంప్రదించవలసిందిగా క్రీడాకారులు తేది 22-11-2006 తర్వాత జన్మించి ఈ క్రింది ఇండెక్స్ ఫార్ములాలో కలిగి ఉండాలి. ఎత్తు(సెంటీ మీటర్లలో) బరువు(కిలోలల్లో) వయసు(సంవత్సరములలో) 250 పాయింట్లు దాటకూడదు. ఇతర వివరాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖక్ష సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్ 9849210746ను సంప్రదించాలని, ఇందులో ఎంపికైన క్రీడాకారులు 28-10-24 నుండి 30-10-24 వరకు మహబూబ్‌నగర్ నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.



## ప్రశ్నించే ప్రగతిశీల శక్తులు ఏకం కావడమే సాయిబాబాకి ఘన నివాళి

**-ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు అరికిల్ల దేవయ్య**

శాయంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రశ్నించే గుణం ప్రగతీ శీల శక్తులు ఏకమై పాసిస్ట్ శక్తులపై పోరాటాలు కొనసాగించడమే ప్రొఫేసర్ సాయిబాబాకు ఘన నివాళి అని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు అరికిల్ల దేవయ్య అన్నారు. శాయంపేట మండ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రొఫేసర్ జీఎన్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ అర్పించారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ దేశంలో ప్రశ్నించే ప్రగతీశీల శక్తులపై, కవులు, కళాకారులు, పౌరహక్కుల నేతలపై అర్బన్ నక్సలైట్స్ దేశ ద్రోహులు అనేక రకరకాల పేర్లతో హతమార్చడం ఆ కోవలోనే 90 శాతం అంగవైకల్యం కలిగిన ప్రొఫేసర్ సాయిబాబాపై ఉగ్రవాదులపై మోపే ఉప చట్టాన్ని మోసి పది సంవత్సరాలు అండా సెల్‌లో నిర్బంధించడం నిజంగా భారత ప్రజాస్వామ్యానికి తలవంపులేనని సాయిబాబా మరణం ముమ్మాటికి రాజ్యం చేసిన హత్యేనని అన్నారు. పాసిస్ట్ శక్తుల బరితెగింపు చర్యలను దీటుగా ఎదుర్కోవడానికి ప్రజాస్వామికి వాదులు ప్రొఫేసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తితో ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్‌మాదిగ, కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి మండల కార్యదర్శి మామిడి రమేష్, భరత్‌చంద్రమాదిగ, కొమ్ముల పరమేష్‌మాదిగ, సదానందం, సాంబయ్య మల్లయ్య పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ టార్చ్ ర్యాలీ

ప్రభాతవార్త- సుబేదారి:

గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 టార్చ్ ర్యాలీ నేడు హనుమకొండ చేరుకుంటుందని జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎంకప్ 2024 పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బుదవారం ఉదయం 7 హనుమకొండ వేయి స్థంబాల గుడి నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురంభీమ్, ఆసీఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా, పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి, జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారని తెలిపారు. బుదవారం హనుమకొండలో జరిగే ర్యాలీలో జిల్లా ప్రజలు ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని అశోక్‌కుమార్ తెలిపారు.

## మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతిని జయప్రదం చేయండి

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఎంసిపిఐ వ్యవస్థాపకులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, నగర కార్యదర్శి నుంచు జగదీశ్వర్‌లు కోరారు. వరంగల్ అండ్ బ్రిడ్జి దగ్గర పార్టీ ఆఫీసులో ఓంకార్ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కరపత్రము ఆవిష్కరించి మాట్లాడుతూ సూర్యపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ 14 ఏళ్ల వయసులోనే భూస్వాములు నాటి నైజాములకు వ్యతిరేకంగా దోపిడి వెట్టిచాకిరి బానిసత్వం మహిళలపై సాగుతున్న దురాగతాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించారు. అటవీ భూములను 50వేల ఎకరాలు, భూస్వాముల భూములు పేదలకు పంచి దున్నేవాడికే భూమి కావాలని పోరాడిన మహానాయకుడు ఓంకార్ అని కొనియాడారు. వారు చనిపోయి 16 సంవత్సరాల అవుతున్న సందర్భంగా అక్టోబర్ 17న నర్సంపేట తాలుకా మచ్చాపురంలో నూట ఇరవై ఐదు అడుగుల స్థూపం వద్ద సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్, మాలి ప్రభాకర్, అప్పనపూరి నర్సయ్య, నలివెల రవి, రాయినేని ఐలయ్య, జట్టబోయిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రచారం

**17న ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు**

**కాట్రగడ్డ వర్సెస్ బాదం ప్యానెల్**

**మిల్లర్ల మద్ధతు ఎవరికి దక్కేనో ?**

**ఆసక్తికరంగా మారనున్న అసోసియేషన్ ఎన్నికలు**





*ములుగు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :* ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, అనంతరం ఎన్నికలు ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 17న జరుగనున్నట్లు తెలిసింది. గతంలో ఎప్పుడైనా అసోసియేషన్ ఏకగ్రీవం అవుతుండగా, ఈ సారి ఎన్నికలు అనివార్యం కానున్నాయి. అందులో భాగంగానే రెండు ప్యానెల్స్ హోరా హోరీగా క్యాన్వయిజింగ్ ప్రారంభించారు. గత రెండు రోజుల నుండి కాట్రగడ్డ సతీష్ ప్యానెల్, బాదం ప్రవీణ్ ప్యానెల్‌లు ఎవరికి వారే తిరుగుతూ ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్ల మద్ధతు కూడ గట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రెండు ప్యానల్స్ రంగంలోకి దిగెందుకు సన్నద్ధం అవుతున్నాయి. గత రెండు సార్లు గోవిందరావుపేట మండలానికి చెందిన కాట్రగడ్డ సతీష్ కుమార్ అధ్యక్షునిగా కొనసాగారు. ప్రస్తుతం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా వ్యవహరించిన బాదం ప్రవీణ్ ఈ సారి తాను ప్యానెల్ ఏర్పాటు చేసుకొని పోటీలోకి దిగనున్నట్లు సమాచారం. అయితే ములుగు జిల్లాలో గతంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా సమ్మిరెడ్డి కొనసాగగా, ఆ తరువాత కాట్రగడ్డ సతీష్ కుమార్ రెండు టర్మ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన హయాంలో సిఎంఆర్ ధాన్యం విషయంలో ఏర్పడ్డ మిల్లర్ల సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేశారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌కు పక్కా భవనం సుమారు కోటిన్నర రూపాయలతో నిర్మాణం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కొంత మంది మిల్లర్లు ప్రస్తుత అధ్యక్షుడికి వ్యతిరేకంగా పోటీలో నిలుచుంటున్నారు. బాదం ప్రవీణ్ ఆర్య వైశ్య కులానికి చెందిన వాడు కాబట్టి మెజార్టీ ఆర్యవైశ్యులతో పాటు మరికొంత మంది మిల్లర్లు బాదం ప్రవీణ్‌కు మద్ధతు ఇస్తుండగా, మిగతా వారు సతీష్ కుమార్‌కు మద్ధతు ఇస్తున్నారని తెలుస్తుంది. ప్రస్తుత అధ్యక్షుడు సతీష్ కుమార్ గత 40 ఏళ్ల నుండి రైస్ మిల్లర్ వ్యాపారంలో ఉండగా, బాదం ప్రవీణ్ గత నాలుగేళ్లుగా ఈ వ్యాపారం లో కొనసాగుతున్నారు. అయితే ములుగు జిల్లాలో మిల్లర్స్ అసోసియేషన్‌లో మొత్తం 45 మంది సభ్యులు ఉండగా, ఇందులో 35 మంది పాత సభ్యులు కాగా, 10 మంది కొత్త సభ్యులు ఉన్నారు. గెలుపు ఓటముల్లో ఈ పది మంది కొత్త సభ్యులే కీలకం కానున్నారు. అయితే రెండు ప్యానల్స్ కు చెంది వారు ఎవరికి వారే తమకు పూర్తి మద్ధతు ఉందని పేర్కొంటున్నారు. మరో రెండు రోజుల్లో ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనేది వేచి చూడాల్సి ఉంది. అయితే ఇద్దరు వ్యక్తులు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో మంత్రి సీతక్కను కలిసి తనకు మద్ధతు ఇవ్వాలని ఇరువురు కోరినట్లు సమాచారం, అయితే మంత్రి సీతక్క ఆశీస్సులు కాట్రగడ్డ సతీష్ కుమార్‌కు ఉంటాయా ? లేక బాదం ప్రవీణ్ కుమార్ ఉంటాయా అనేది చూడాల్సి ఉంటుంది ? అయితే ఇద్దరు వ్యక్తులు కూడా మంత్రి ఆశీస్సులు తమకే ఉన్నాయని ఎవరికి వారే మిల్లర్ల వద్ద చెప్పుకుంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఆ అధికారులు వృత్తినే దైవంగా భావించారు





**ఉద్యోగరీత్యా బదిలీలు సహజం**

**ఏఈ, లైన్‌మెన్‌ల వేణుగోపాల్ పనితీరు పలువురికి ఆదర్శం**

**ఐఎన్‌టియుసి 327 ములుగు జిల్లా అధ్యక్షులు రాంచందర్**

**వెంకటాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** విద్యుత్ శాఖలో వెంకటాపూర్ సెక్షన్‌లో పనిచేసిన ఆ అధికారులు వృత్తినే దైవంగా భావించారు. విద్యుత్ శాఖ మండల ఏఈ సురేష్ పర్యవేక్షణలో అధికారులంతా ఎండనకా, వాననకా విద్యుత్ సరఫరాలో ఏర్పడ్డ ఆటంకాలను ఎప్పటికప్పుడు తొలగించి వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా పరిష్కారం చేశారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న ఏఈ సురేష్, ఎల్‌ఐలు వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, లైన్ మెన్ వేణుగోపాల్ రెడ్డిలను సబ్ ఇంజనీర్ సాంబరాజు ఆధ్వర్యంలో శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంచందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల, రైతుల సమస్యలు పరిష్కరించడంలో బదిలీపై వెళ్తున్న అధికారులు అలుపెరుగక పనిచేశారు. అధికారులు వృత్తి రీత్య ఎక్కడికి వెళ్లిన ప్రజల మనస్సులో చిరస్తాయిగా నిలిచి విధంగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎల్‌ఐ ఉదయ భాస్కర్, ఎల్‌ఐ మల్లారెడ్డి, ఎల్‌ఎం రాజేష్, ఏఎల్‌ఎంలు రాజు, రమేష్, లక్ష్మణ్, కృష్ణాకర్, సురేశ్, వేణు, గాలి రాజు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం

**వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ**



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్టుగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ తెలిపారు. ఇటీవల వరంగల్ పోలీసు కమిషరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖాపరమైన సమస్యల వల్ల బాధపడుతున్నట్టుగా వరంగల్ కమిషనర్ దృష్టికి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సమస్యలను పరిష్కరించేందుకు గాను వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని పోలీసు కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకోసం కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఎస్‌ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఇకపై పోలీసు సిబ్బంది తమ వ్యక్తిగతం కాని, శాఖాపరమైన సమస్యలు ఉంటే నోడల్ అధికారి ఫోను నెంబర్ : 9948685494 కు ఫోను ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలియజేయాల్సి ఉంటుంది. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా సిబ్బంది తమ వ్యక్తిగత సమస్యలు, శాఖాపరమైన సమస్యలు పోలీసు కమిషనర్ ప్రత్యక్షంగా కలుసుకుని తెలియజేసేందుకు గాను ఇకపై పోలీసు సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే కమిషనరేట్‌కు రావాల్సి ఉంటుందని, అలాగే పోలీసు కమిషనర్‌ను కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పనిసరిగా అనుమతి మంజూరు చేయాల్సిందిగా వరంగల్ పోలీసు కమిషనర్ మంగళవారం అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

## ములుగు వార్త

# పారిస్ పారాలింపిక్స్ 2024 కాంస్య పథక విజేతకు సన్మానం

*పర్వతగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



పారిస్ పారలింపిక్స్ 2024 కాంస్య పథక విజేత కుమారి దీప్తి జీవంజిని తన స్వగ్రామం పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామం నందు తన స్వగృహంలో పూల బొకే, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పర్వతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్‌నాయక్, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

# ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం

*పర్వతగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*




ప్రపంచ చేతుల పరిశుభ్రథ దినోత్సవం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడివో మాలోతు శంకర్‌నాయక్ పాల్గొని చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అతిసార, శ్వాస కోశ వంటి రోగాల నుండి దూరంగా ఉండవచ్చని సూచించారు. జిల్లా స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ మలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నానం కన్నా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం అతి ముఖ్యమని అన్నం తినే ముందు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో బాగా రుద్ది శుభ్రపరుచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో పాక శ్రీనివాస్, ఎంఈవో జీ.లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవాలకు గాలికుంటు వ్యాదిని నిరోదించాలి

*పర్వతగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



జీవాలకు ఉచిత గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు వేయించి వ్యాదుల భారిన పడకుండా చూడాలని పశుసంరక్షణ దారులకు మండల పశువైద్యాధికారి డా.కే.రాజు అన్నారు. మంగళవారం పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాది నిరోదక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం 15-10-2024 నుండి 14-11-2024 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించబడును పశువులలో గాలికుంటు వ్యాది రాకుండా నిరోధించడం కొరకు ఈ టీకాలు వేయడం జరుగుతుంది కావున ప్రతి గ్రామంలోని పశువుకి టీకాలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీవో అమరావతి, గోపాలమిత్రులు కుమార్, లక్ష్మణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య బోధన అందించాలి

**-డిఈఓ కే.సత్యనారాయణ**

మోటకొండూర్ (ప్రభాతవార్త):

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య బోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కే.సత్యనారాయణ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూర్ మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సందర్శించి తరగతి గదులలోని విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తూ



తల్లిదండ్రులను ప్రోత్సహించి అధిక సంఖ్యలో పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ.గఫార్, రజిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కుంభం

**-అభివృద్ధి కార్యక్రమాలకు**

**నిధులు మంజూరు చేయాలని వినతి**

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని, చిన్నేరువాగుపై నాలుగు చెక్ డ్యాంలు, వడపర్తి, అనాజీపురం, బొల్లేపల్లి, మాదారం వద్ద చెక్ డ్యాంలు నిర్మించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి అందుకు సంబంధించిన అధికారులను ఆయన ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం మైనర్ ఇరిగేషన్ ఈఎన్సీ



చంద్రశేఖర్‌ని, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్‌ని కలిసి బొల్లేపల్లి, భీమలింగం, అలినగర్ కాల్వల అభివృద్ధిపై చర్చించారు.

# ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి

**-ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

పట్టణంలో డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య భాగస్వాములు చిక్క ప్రభాకర్, సింగనబోయిన మల్లేశం, దరిపెల్లి నవీన్ కుమార్, ఏ.మణిపాల్ రెడ్డిలు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను తెలంగాణ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవటంతో లెక్చరర్స్ వేతనాలు, కళాశాల భవనం అద్దె, విద్యుత్ బకాయిలు, ప్రాపర్టీ టాక్స్, ఇతర ఖర్చుల వల్ల కళాశాలల నిర్వహణ భారంగా మారటం వల్ల నిర్వహిస్తున్న నిరవధిక కళాశాలల రెండవరోజు బంద్‌లో భాగంగా తమకు ప్రభుత్వం తరపున రావలిసిన




పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనియెడల ఈ బంద్‌ను ఇలాగే కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కర్రాల శ్రీనివాస్, జి.ఎల్లేష్, కె.రమేష్, సంతోష్, జె.వెంకన్న, నవీన్, బాలేశ్వర్, వెంకటరమణ, నల్ల మాస రాజు, శ్రవణ్ కుమార్ రెడ్డి, పుల్ చందు, దీపిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వివేరా హోటల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**-ఆహార నాణ్యత పాటించని హోటల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం**

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

పట్టణంలోని బైపాస్‌లో గల వివేరా హోటల్‌లో వినియోగదారుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్‌లోని వంటగదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. నాణ్యత కలిగిన వస్తువులను మాత్రమే వాడాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వాడకూడదని, నాణ్యమైన ఆహార పదార్థాలని ప్రజలకు అందించాలని, లేనిచో చట్టబద్దమైన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు హెచ్చరించారు. హోటల్‌లో సేకరించిన శాంపుల్స్ కల్తీవని తేలినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.



# సీపీఎం 8వ మండల మహాసభను జయప్రదం చేయాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):




ఈనెల 17న జరిగే సీపీఎం ఎనిమిదవ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశాన్ని గడ్డమీది నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17న తుర్కపల్లి మండల నిర్వహిస్తున్న మహాసభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కార్యదర్శి వర్గ సభ్యులు బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

# కలుషిత, దుర్వాసనతో మంచినీటి సరఫరాపై ఫిర్యాదు

**స్పందించిన కమిషనర్**



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త** వరంగల్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా కలుషితమైన రంగుమారిన మంచినీరు సరఫరా అవుతుందని పత్రికల్లో అనేక కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బల్దియా ప్రధాన కార్యాలయంలో గత సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో 29వ డివిజన్ రామన్నపేటకు చెందిన స్థానికులు కలుషిత నీరు, దుర్వాసన రంగుమారిన నీరు సరఫరా అవుతుందని నీటి నమూనాతో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కమిషనర్ తక్షణమే రామన్నపేట ప్రాంతాన్ని తనిఖీ చేసి కలుషిత నీటి సమస్య నివారించడానికి చర్యలు తీసుకుని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన క్రమంలో వెంటనే సిబ్బంది క్షేత్రస్థాయిలో రామన్నపేటలోని పలు గల్లీలతో పాటు ఫిర్యాదుదారు నల్లా రేణుక, విజయల ఇండ్ల వద్ద విచారణ జరిపారు. వారం రోజుల క్రితం సరఫరా అయిన తాగునీటి నమూనాలు తీసుకొచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందని, దీన్ని స్వయంగా ఫిర్యాదుదారులు అంగీకరించారని ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న నీరు శుభ్రంగా ఉందని, ఎటువంటి వాసన, రంగు లేకుండా తాగడానికి అనుకూలంగా సరఫరా జరుగుతుందని, నగర వాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు.



# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గుండాల (ప్రభాతవార్త):

మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుమారు 150 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూషా మాట్లాడుతూ.. రైతులు సకాలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని, పశువులు కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్, విఏ ప్రవీణ్, గోపాలమిత్రులు గోవింద్, కిష్టయ్య, నరేష్, శ్రీను, శేఖర్, సోమశేఖర్ రైతులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు అర్ధ శతాబ్దపు సభను జయప్రదం చేయాలి

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

మున్సిపల్ కేంద్రంలోని పీడీఎస్‌యు పివైఎల్ ఆధ్వర్యంలో అర్ధ శతాబ్దము ఉత్సవ సభ గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పీవైఎల్ పోచంపల్లి పట్టణ శాఖ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ.. విద్యార్థుల స్కాలర్షిప్లు హాస్టల్ వసతులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ మొదలగు ఎన్నో ఉద్యమాలలో ముందుండి పోరాడుతుందని జార్జి రెడ్డి కలలు కన్నా విద్యావ్యవస్థను పూర్తిగా ప్రతిష్టం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్టోబర్ 24న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఠాగూర్ ఆడిటోరియంలో భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకున్నారు.

# పోలీసుల వైఖరిపై సీపీకి లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంలో పోలీసుల వైఖరితో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ, తగు చర్యలు తీసుకోవాలని సీపీకి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లేఖను రాసారు. ఈ లేఖ ద్వారా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోకవర్గంలోని పోలీసు స్టేషన్లలో సామాన్య ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులు చేసే పరిస్థితి నేడు లేదు. గత కొన్ని నెలలుగా పోలీసుల యొక్క మాటతీరు, వ్యవహారశైలి ప్రజలను అవమానపరిచే విధంగా కించపరిచేవిధంగా ఉంది. ప్రతి పిటీషన్ వెనక ఏ పార్టీ వారు ఉన్నారనే కోణంలోనే పోలీసుల ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అధికార పార్టీ తరుపున వచ్చే పిటీషన్లకు మర్యాదగా ప్రవర్తించడం, బీఆర్ఎస్, ఇతర పార్టీ వారి ఫిర్యాధులైతే అమర్యాదగా ప్రవర్తించడం అనేక సంఘటనలను గత కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. అధికార పార్టీలో కుమ్మక్కై, ఫిర్యాదులు చేపించటం, దాని పరిష్కారం పేరుతో వసూళ్లకు పాల్పడటం విచ్చవిడిగా జరుగుతుంది. కొన్ని పోలీస్టేషన్లలో పోలీసు అధికారులు పిటీషన్‌దారున్ని నీధి ఏ పార్టీ అని ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదుదారుడు ప్రతిపక్ష పార్టీ వ్యక్తి అయితే అధికా పార్టీ ఫిర్యాదు రాకముందే పిటీషనర్ కు వ్యతిరేఖమైన మాటలు, చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో జరిగిన అనేక సంఘటనల్లో పోలీసుల వైఫల్యం అధికార పార్టీ వారి మాటలకు ప్రభావితం అవుతూ వారికి దాసోహం అయి పని చేస్తున్నారు తప్ప ప్రజల కోణంలో పోలీసులు పనిచేయడం లేదన్నారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తతంగం పదుల సంఖ్యల్లో కేసుల్లో పోలీసులు వ్యవహరించిన తీరు తెన్నులు, ఇతర అక్రమాలపై అన్ని రకాలతో కూడిన ఆధారాలను తమకు అందచేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీనిపై ప్రత్యేక ఇంటిలిజెన్స్, ఎస్బీ ఎలా రిపోర్ట్ చేస్తున్నారో తెలియదు. డివిజన్‌లో జరిగిన అనేక సంఘటన పట్ల ఉన్నత స్థాయి అధికారితో విచారణ చేపడితే అన్ని రకాల ఆధారాలు పోలీస్ అధికారులు అందజేయడం జరుగుతుంది. పదేండ్లు తాము అధికారంలో ఉన్నాము. పరిపాలన సాగించాము. ఎక్కడా కక్షపూరిత రాజకీయాలు, రాజకీయ విద్వేషాలు, అరాచకాలకు తాము పాల్పడలేదు. ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు. శాంతి యుతమైన నర్సంపేట ప్రాంతం నేడు అశాంతి వైపు నడిపే కుట్ర చేస్తున్నది. ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులే. కుట్రలు చేస్తే ప్రజలు పోలీసుల వద్దకు వస్తారు. అలాంటి



పోలీసులే ఈ రకంగా ప్రజలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలి. శాంతి భద్రతల వైఫల్యానికి కొన్ని ఉదాహరణలు సైతం మీ ముందు ఉంచుతాము. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటి వరకు నలుగురు ఎస్‌హెచ్‌వో మాదారు. నర్సంపేట పోటీస్ స్టేషన్‌లో జరుగుతున్న వసూళ్ల దందా తతంగం, అరాచకాలు ప్రజాప్రతినిధులను అగౌరవ పర్చటం, కబ్జాలకు పోలీసులే నిలబడి హద్దులు ఏర్పాటు చేయించడం లాంటి ఘటనలు వాటి ఆధారాలు ఉన్నాయి. అనేక దందాలలో పోలీసులు ప్రత్యక్షంగానే పొల్గొంటుండటం బహిరంగ రహస్యం. నియోజకవర్గంలో ఎవరిని అడిగినా బహిరంగ రహస్యం... నియోజకవర్గంలో ఎవరిని అడిగినా ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తారు. నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే 8మంది ఎస్ఐలు మారారు. దుగ్గొండి సర్కిల్‌లో 10 నెలల్లో 3మంది సిఐలు మారటం జరిగింది. దీన్ని బట్టి శాంతి భద్రతలు ఏ స్థాయిలో విఫలం చెందాయో అర్థం చేసుకోవచ్చు. దీనికి బాధ్యులు ఎవరనేది విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ఘటనలకు సంబంధించిన అన్ని ఆధారాలను గత మూడు నెలలుగా మా మండల నాయకుల ద్వారా సేకరించడం జరిగింది. ప్రశాంతంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో హింస కక్ష పూర్తి రాజకీయాలకు వేదిక చేయడం హేయమైన చర్య. పోలీసులు ఈ అక్రమాలకు అండగా నిలబడటం మంచిది కాదు. ఈ అంశంపై సమీక్ష నిర్వహించి, ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల వ్యవస్థాపకునిగా నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి స్వయంగా ముఖ్యమంత్రిని, మంత్రులను నేను లేఖ ద్వారా ఆహ్వానిస్తే నన్ను హౌస్ అరెస్ట్ చేయడంతో పాటు మా మండల నాయకత్వాన్ని జిల్లాలో వివిధ పోలీస్టేషన్లలో నిర్భందించడం పోలీస్ దుశ్చర్యంగా బావిస్తున్నామన్నారు.

## కిరాయి చెల్లించలేదని గురుకులానికి తాళం

చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తమకు రావాల్సిన కిరాయి చెల్లించలేదని గురుకులానికి తాళం వేసిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. దుగ్గొండి మండలానికి సంబందించిన సాంఘీక సంక్షేమ బాలికల సంక్షేమ గురుకులం చెన్నారావుపేటలోని స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయం ఆవరణ సమీపంలో ఏర్పాటు చేశారు. కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రభుత్వం వారికి కిరాయి చెల్లించాల్సి ఉంటుంది. కాగా దసరా సెలువుల అనంతరం మంగళవారం విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో భవనం యజమాని కంది గోపాల్‌రెడ్డి ఉదయం గురుకులానికి తాళం వేశాడన్నారు. తమకు 18 నెలలుగా కిరాయి డబ్బులు ఇవ్వలేదన్నారు. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటున్నారు తప్పా కిరాయి డబ్బులు ఇవ్వడం లేదంటున్నారు. దీంతో గురుకులానికి వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు తాళం వేసి ఉండటంతో బయటే ఉండిపోయారు. కాగా అక్కడికి చేరుకున్న ప్రిన్సిపాల్ జయలక్ష్మి ఉన్నతాధికారులతో మాట్లాడి పది రోజుల్లో కిరాయి డబ్బులు చెల్లిస్తామని చెప్పడంతో తాళం తీశారు. దీంతో విద్యార్థులు గురుకులంలోకి వెళ్లారు.

# ఎల్కతుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ ఐకెపి సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. సన్న రకాల వడ్లకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వడ్లకు 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ ద్వారానే కొనుగోలు చేయాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిఎస్ఓ ఉమారాణి, ఎమ్మార్వో జగత్ సింగ్, డిపిఎం ప్రకాష్, డిటిపిఎఫ్ రమేష్, ఏవో రాజ్‌కుమార్, ఏఈపీఎం రవీందర్, సీసీ రవీందర్, దివ్య తేజ, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు భవాని, సీఏ కోమలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ఇంద్రసేనారెడ్డి, శనిగరం వెంకటేష్, గోలి రాజేశ్వరరావు, సాహూ, పాక రమేష్, నవీన్ కుమార్, సంఘ సభ్యులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల వేతనాలను ప్రభుత్వం చెల్లించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఇటీవల ఐదు సంవత్సరాల పదవీకాలం ముగించుకొని పదవీ విరమణ పొందిన సర్పంచ్‌ల పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక తపాలా కార్యాలయం ద్వారా ఈ సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి రిజిస్టర్ పోస్టు ద్వారా లేఖ పంపించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలం నుండి గ్రామ సర్పంచ్‌లకు ప్రభుత్వం అందించే గౌరవ వేతనం నిలిచిపోవడంతో పాటు అభివృద్ధి పనుల కోసం సర్పంచ్‌లు పెట్టిన ఖర్చు సైతం ప్రభుత్వం నుండి విడుదల కాకపోవడంతో మాజీ సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు అప్పుల పాలు అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం



చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల వేతనాలను విడుదల చేయడంతో పాటు సర్పంచ్‌లకు రావాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను అందజేయాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి పాఠశాల విద్యార్థి ఎంపిక

దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త




మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలకు చెందిన బొమ్మగాని సాయినియాజ్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ రవి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 19 రెజ్లింగ్ పోటీలు హన్మకొండ జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగిందన్నారు. బొమ్మగాని సాయినియాజ్ 57 కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ నెల 16, 17వ తేదిల్లో హైదరాబాద్‌లో జరుగు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థిని బొకేలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, కోచ్ ఇటుకాల దేవేందర్, పీఈటీలు కార్తిక్, అంజద్‌పాషా, విజయ్, చైతన్య, చందన పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ



ఎన్నికలకు ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్‌లు కోరారు. మండలంలోని నారక్కపేటతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 6వ తేది లోపు మూడు సంవత్సరాల ఉన్నత పాఠశాలల్లో బోధన చేసిన ఉపాధ్యాయులు ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకోవాలని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటెడ్ అద్యక్షుడు జీ.చంద్రశేఖర్, సీహెచ్ తిరుపతిరెడ్డి, ఎస్.సతీష్‌కుమార్, ఎల్.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు కే.వెంకటరామ్, నర్సయ్య, కార్యదర్శి ఎం.బిక్షపతి, జీ.సతీష్, జిల్లా అసోసయేటెడ్ అద్యక్షుడు అన్న మహేందర్, కందకట్ల నాగరాజు, ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, మండల బాధ్యులు బి.కృష్ణ, కే.వినోద పాల్గొన్నారు.

## కళా నైపుణ్యాల ప్రతిభను వెలికితీసేందుకే కళాఉత్సవ్ పోటీలు

### - డీఈవో కె.రాము



**జనగామ టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :**
విద్యార్థుల్లోని వివిధ కళా నైపుణ్యాల ప్రతిభను తెలుసుకోవడానికి వారిని ప్రోత్సహించేందుకు కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీఈఆర్‌డీ (ఢిల్లీ), రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్షాభియాన్ ఆధ్వర్యంలో కళా ఉత్సవ్ 2024వేదికగా జిల్లాస్థాయిలో ఈనెల 17,18తేదీల్లో జనగామలోని ఏకశిలా బీఈడీ కాలేజీలో ఈ కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళ, సాంప్రదాయక కథలు చెప్పడం వంటి ఆరు అంశాలపై కళ్ళా ఉత్సవ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఉప అంశాలుగా జానపద, గిరిజన, సాంప్రదాయ, దేశభక్తి, ఆధ్యాత్మిక, డోల్, డోలక్, డ్రాయింగ్, పెయింటింగ్ ఏకపాత్రిభినయం లాంటి ఇతర ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో 9నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. ఈ నెలాఖరులో రాష్ట్రస్థాయి పోటీలు, నవంబర్‌లో జాతీయస్థాయి కళా ఉతవ్ పోటీలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనెలా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు చర్యలు తీసుకోవాలని డీఈవో కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుడి వీరంగం

**-కాలనీవాసులపై బూతుల పురాణం**

**-మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ ఆగ్రహం**

**-ఎక్కువ మాట్లాడితే తంతా అంటూ బెదిరింపులు**

**హసన్ పర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి కాలనీవాసులపై చేసిన వీరంగం మంగళవారం డివిజన్‌లో చర్చనీయాంశంగా మారింది. డివిజన్‌లోని గాంధీనగర్ కాలనీలో మంగళవారం పారిశుధ్య కార్మికులు రోడ్డుపై ఉన్న చెత్తను వుడ్చి ఓ ఇంటి ముందు కుప్పగా చేర్చడంతో వివాదం మొదలైనట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఇంటి యజమాని చెత్తను ఇంటి ముందు నుంచి తీసేయండి అంటూ ఓ కార్మికురాలుకి చెప్పడంతో, ఆమె వినిపించుకోకుండా వెళ్ళిపోయినట్లు ఆ ఇంటి యజమాని తెలిపాడు. ఆ తరువాత ఆమె మరో కార్మికుడు(జవాను)తో కలిసి వచ్చి ఇంటి యజమానితో వాగ్వివాదానికి దిగడంతో గొడవ తీవ్ర స్థాయికి చేరింది. ఆ సమయంలో ఆమె తోడుగా వచ్చిన కార్మికుడు ఇంటి యజమానిని నానా బూతులు తిడుతూ నీ ఇంటి చెత్తను నీ ఇంట్లోనే ఉంచుకోవాలని, బయట పోస్తే బాగుండదని హెచ్చరించినట్లు కాలనీవాసులు తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ఇంటి యజమానికి జవాన్‌కు మధ్య బూతుల పురాణం మొదలైనట్లు, ఒక సమయంలో జవాను నీకు దిక్కున చోట చెప్పుకో, ఎవడు ఏమి చేయలేదు అంటూ ఇంటి యజమాని మీదకు వెళ్లి దురుసుగా ప్రవర్తించాడని వారు పేర్కొన్నారు. ఇద్దరి మధ్య తీవ్ర స్థాయికి చేరుకున్న వాగ్వివాదం ఒకానొక సమయంలో చేతులు చేసుకునే వరకు వెళ్లిందని, ఆ సమయంలో జవాను సహనం కోల్పోయి ఇంటి యజమానిపై చేయి చేసుకోవడానికి సైతం వెనుకాడలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇంటి యజమాని భార్య జోక్యం చేసుకొని గొడవను సద్దు మనిగేటట్లు తెలిసింది. ఇదే తంతు కొన్ని రోజుల క్రితం డివిజన్‌లో అక్కడక్కడ చోటు చేసుకున్నట్లు డివిజన్ ప్రజలు బహిర్గతంగానే చెప్పుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు డివిజన్ పెద్దగా ఉన్న కార్పొరేటర్ సమస్యను పరిష్కరించాలి గాని ఏమీ పట్టనట్లు వ్యవహరించడంతో సమస్య తీవ్ర స్థాయికి చేరుకుంటుందని, ఇది సరైన పద్ధతి కాదని పలువురు వ్యక్తులు సూచిస్తున్నారు. పరిశుద్ధ కార్మికులు గ్రామ సేవకులుగా సేవలు అందించడం వారి విధిలో భాగంగా భావించాలి గాని, ప్రజలపై వారి అక్కసును వెలిబుచ్చడం మంచిది కాదని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పారిశుద్ధ కార్మికులు ప్రజల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలని, ప్రజలు సైతం పారిశుద్ధ్య కార్మికులను గౌరవభావంతో చూడడం నేర్చుకోవాలని పలువురు ప్రముఖులు సూచిస్తున్నారు. కాలనీవాసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు వ్యక్తిని ఉన్నత అధికారులు మందలించి, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

## వరి కోతలు మొదలైన పత్తాలేని కొనుగోలు కేంద్రాలు.. ఊసేలేని బోనస్ ముచ్చట..?

**-రుణమాఫీ పూర్తయ్యేది ఎప్పుడు.. రైతు భరోసా వచ్చేది ఎన్నడు..?**

**-బోగస్ మాటలు ఆపి.. రైతులకు బోనస్ ఇవ్వండి**

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజం**

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**
మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఆరుగాలు శ్రమించే రైతులను రాజులను చేస్తామని, అధికారం చేపట్టిన రోజే పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా అందజేస్తామని, అన్నదాతలు ఎవరు అడగని, ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తోందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం సతీష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరి కోతలు మొదలైన రైతుల పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు వారు పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలని పది నెలల పాలనలో ముఖ్యమంత్రికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదనీ, మొదటి సంతకం రుణమాఫీ, బుకాయించి తీరా కొమురెల్లి మల్లన్న, యాదాద్రి నర్సన్న, భద్రాద్రి రామయ్య, సమ్మక్క సారలమ్మ మీద ఒట్టు పెట్టి మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. ఇచ్చిన హామీల అమలు చేయకపోవడంతో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని అన్నారు. రైతులు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతామన్నారు. రైతులెవరు అధైర్య పడొద్దని, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తామన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు వచ్చే మంత్రిని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, నియోజకవర్గ రైతులను కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న, ఎప్పుడూ ప్రజల పక్షమే పరితపిస్తామన్నారు. వరదల వల్ల పంట నష్టం పోయిన రైతులకు 10వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



## ఈనెల 30లోపు దూరవిద్యా ప్రవేశాల గడువు పొడగింపు

**కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :**
కేయూ దూరవిద్యా కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ డిప్లమో సర్టిఫికెట్ ఓరియంటేషన్ కోర్సులలో 2024-25విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వల్లూరి రామచంనరదం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబరు 30వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. మొత్తం 33కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నామన్నారు. డిగ్రీలో బీఏ, బీకాం (జనరల్, కంప్యూటర్స్) బీబీఏ, బీఎస్సీ, బీఎల్ఐఎస్సీ, ఎంఏ, తెలుగు ఇంగ్లీష్, హిందీ సంస్కృతం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్‌సైన్స్, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, హెచ్ఆర్ఎం, ఎంకామ్, సోషల్ వర్క్, జర్నలిజం అండ్ మాస్ కమ్యునికేషన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, గణితశాస్త్రం, ఎన్విరాన్‌మెంట్ సైన్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, వృక్ష, జంతుశాస్త్రాలు, ఎంఎల్ఐఎస్సీ ఉన్నాయని, డిప్లమో కోర్సులలో కంప్యూటర్ అప్లికేషన్స్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ యోగా సర్టిఫికెట్ కోర్సులలో సీఎల్ఐఎస్సీ మీమిక్రీలో ఓరియంటేషన్ కోర్సులకు ప్రకటన జారీ చేశామని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు అవసరమైన సర్టిఫికెట్‌లు ఫోటో జతచేసి కోర్సు రుసుము ఆన్‌లైన్‌లో గానీ దూరవిద్యా కేంద్రం ఎస్‌బీఐ, ఎక్స్‌టెన్సన్ కౌంటర్ నుంచి చలానా ద్వారా గాని చెల్లించవచ్చునన్నారు. కోర్సులు ఫీజులు మరిన్ని వివరాల కోసం ఫోన్ నం.0870-2461480 / 2461490లలో సంప్రదించాలని ఆచార్య వల్లూరి రామచంద్రం సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించొద్దు..!

**-ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాళేశ్వరం మాజీ ఎంపిటీసీ రేవెళ్ళి మమత**

**భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించడం సరికాదని కాళేశ్వరం గ్రామ మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత-నాగరాజు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఫ్యామిలీ రెస్టారెంట్ పై ఫుడ్ న్స్పెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆమె పెర్కొన్నారు. ఈనెల 14వ తేదిన కటుంబ సమేతంగా ఫ్యామిలీ రెస్టారెంట్‌కి వెళితే బిర్యానీతో పాటు ఇచ్చిన సూపు బుడ్డిపోయి ఉందని ఇదేంటని ప్రశ్నిస్తే రెస్టారెంట్ నిర్వాహకులు దురుసుగా మాట్లాడారని మండిపడ్డారు. ఎవరికైనా చెప్పకుండానే అధికారులంతా తమకు అనుకూలంగానే ఉంటారంటూ హేళనగా మట్లాడరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లూజ్ వాటరన బాటిలన ఇవ్వకుండా సీల్ వాటర్ బాటిల్ తమ లోగో అమర్చి కస్టమర్లకు విక్రయిస్తూ అదనపు దోపిడి చేస్తున్నారని విమర్శించారు. ఫ్రిడ్జ్‌ల సైతం చేపలు రొయ్యలు చికెన్ మటన్ మాంసం స్టోరేజీలు ఉన్నట్లు అనుమానం కలుగుతుందని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆమె డిమండ్ చేశారు.

## సీఐటీయులో చేరిన కేయూ ఉద్యోగ కార్మికులు

**కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :**
కేయూలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 40మంది మంగళవారం సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ యూనివర్శిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి ఆధ్వర్యంలో కేయూలో జరిగిన సమావేశంలో చేరారు. సీఐటీయులో చేరిన వారికి రాగుల రమేష్ కండువాల కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో సీఐటీయు గత 50సంవత్సరాలుగా ఉద్యోగ కార్మిక సమస్యలను పోరాడి సాధించిందని, దానికి ఆకర్షితులై చేరుతున్న వారి సమస్యలపట్ల రాబోయే కాలంలో ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీ ఉద్యోగ కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి క్రమబద్ధీకరణ చేయాలని ఈసందర్భంగా రాగుల రమేష్ డిమాండ్ చేశారు. యూనివర్శిటీలకు ఇవ్వాల్సిన గ్రాండ్లను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉద్యోగులకు కనీస వేతనాలు అందడం లేదని, యూనివర్శిటీల బలోపేతం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రమేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు కార్మిక కోడులను తక్షణమే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని రమేష్ డిమాండ్ చేశారు. సీఐటీయులో చేరిన వారిలో ఎర్రెల్లి శోభన్‌కుమార్, మామిండ్ల పున్నం చందర్, ఇంద విజయరావ్, అలవాల రంజిత్, దామెర రణధీర్, పత్యం నాగరాజులతోపాటు కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐటీయు యూనివర్శిటీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కేయూ అధ్యక్షులు ఆకుతోట రామచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, పల్లంరాజు, మధు, సందీప్, శోభ, రజిత, సంగల్ శ్రీనివాస్‌లతోపాటు ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పరిశుభ్రత దినోత్సవం

**భీమదేవరపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ చేతి పరిశుభ్రత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల యందు విద్యార్థులకు హ్యాండ్ వాష్ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## అష్టదళపాద పద్మారాధన పూజ

చిల్పూరు, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



చిల్పూరు మండలకేంద్రంలో శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం పురస్కరించుకుని కార్యనిర్వహణాధికారి ఎస్. మోహన్‌బాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన పూజను బంగారు పద్మాలతో నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ మాజీ చైర్మన్ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 17న కలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

జనగామ టౌన్, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



ఈనెల 17వ తేదీన మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17వ తేదీ ఉదయం 11గంటలకు కలెక్టర్ కార్యాలయం ఐడీఓసీలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి కార్యక్రమంలో అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కోసం దరఖాస్తుల గడువు పొడిగింపు

జనగామ టౌన్, అక్టోబరు 15 (ప్రభాతవార్త :

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కింద ఉన్నత చదువులకై అందించే ఆర్థికసాయం కొరకు దరఖాస్తుల గడువు ఈనెల 29వరకు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థికసాయానికి అర్హులైన (ఏదైనా నాలుగు సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారినుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాలలు, కళాశాలలు బంద్‌చేయాలని ఏబీవీపీ శాఖ విజ్ఞప్తి

జనగామ టౌన్, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



జనగామ పట్టణంలో ఈనెల 16, 17తేదీలలో దుర్గమ్మ పండుగ సందర్భంగా జనగామ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ ఇవ్వాలని ఏబీవీపీ శాఖ తరుపున విజ్ఞప్తిచేస్తున్నట్లు ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి వచ్చే దుర్గమ్మ పండుగ జిల్లా హెడ్‌క్వార్టర్ అయినటువంటి జనగామలో జరుగుతుంది కనుక ఘనంగా ఈ పండుగ నిర్వహించాలని జనగామ పట్టణ పెద్దలు, ఇతర నాయకులు నిర్ణయం తీసుకున్నారని, కుటుంబ సభ్యులతో బంధువులు కూడా అత్యంత సంతోషంగా నిర్వహించుకునే పండుగ కావున దుర్గమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని ఈరెండు రోజుల పాటు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సెలవులు ఇవ్వాలని ఏబీవీపీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియచేశారు.

## సీఎం కప్ ర్యాలీలో క్రీడాకారులు పాల్గొనాలి

జనగామ టౌన్, అక్టోబరు 15 (ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సీఎం కప్-2024లో గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు క్రీడాకారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహిస్తున్నందున అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీన హన్మకొండ జిల్లా నుంచి జనగామ జిల్లాలోకి క్రీడాజ్యోతి ర్యాలీ ప్రవేశిస్తుందని, అదేరోజు సాయంత్రం4గంటలకు యశ్వంతాపూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఎల్లమ్మ గుడి నుంచి జనగామ చౌరస్తా వరకు ఈ క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించ బడుతున్నందున జిల్లాలోని క్రీడాకారులు, యువత క్రీడాసంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు అధికసంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా యువజన, క్రీడా అధికారి కోరారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండాలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు భూక్య యాదగిరి అధ్యక్షతన నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఎన్నుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుగా వాంకుడోతు యాకు, ఎర్రబెల్లి మమత, పంగ వెంకన్న, మూడ సోమన్న, భూక్య కవిత లను కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా నిజమైన లబ్ధిదారులను పేద, బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియచేశారు. ఈకార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ హమీద్‌ను కలిసిన భాగ్యలక్ష్మీ

బచ్చన్నపేట, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



ఎస్ఐ హమీద్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అమ్మెజు భాగ్యలక్ష్మీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన హమీద్‌ను భాగ్యలక్ష్మీతోపాటు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో బండి సురేష్, ఒగ్గురాజు, బండి కృష్ణ, కుక్కల రాజు, గుండని రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలకు సెలవుకోరుతూ కలెక్టర్‌కు వినతి

(ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యాసంస్థలకు సెలవుకోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసినట్లు విద్యార్థి జేఏసీ చైర్మన్ పిట్టల సురేష్ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో ఈనెల 16, 17వ తేదీలలో జరుగు శ్రీదుర్గామాత పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యాసంస్థలకు సెలవుకోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ను కలిసి వినతిపత్రం అందచేసినట్లు విద్యార్థి జేఏసీ చైర్మన్ పిట్టల సురేష్, కాగితాల అజయ్ తెలిపారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆదర్శ యువమండలి నూతన కార్యవర్గం ఎన్నిక

దేవరుప్పుల, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామ ఆదర్శ యువ మండలి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ఆదర్శ యువ మండలి సభ్యులు, అధ్యక్షునిగా కారుపోతుల సందీప్, ఉపాధ్యక్షునిగా సంగి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి నాగరాజు, స్పోర్ట్స్ కన్వీనర్‌గా ఆకవరం రాజు, కల్చరల్ ఇన్‌ఛార్జి కరె అశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, ముత్యాల నరేష్, పెదగోని రాజు, దూడల ఉపేందర్, అరవింద్, చిక్కుల వెంకటేశ్, గొడిశాల రాజేందర్, రంజిత్, ప్రదీప్, శివ, సురేష్, బింగి శ్రీకాంత్, చెరకు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

పాలకుర్తి, అక్టోబరు 15 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మెలుగూరి యాకయ్యగౌడ్ మాట్లాడుతూ వీఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ముందుందు అనేక కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు అండగా వీఆర్ ఫౌండేషనన నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు పి.శోభారాణి, ఉపాధ్యాయులు రమేష్, బలరాం, నరసింహమూర్తి, అశోక్, వెంకటయ్య, సోమయ్య, తమ్మి మధు, శోభ, రవి, పీఈటీ సొమ్మల్లు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణీని ప్రయాణికురాలికి అందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, (ప్రభాతవార్త



భూపాలపల్లి బస్టాండ్‌లో ప్రయాణికురాలు బస్సు ఎక్కుతుండగా ఆమె సెల్లు మరో ప్రయాణికురాలు దొంగలించడంతో బాధితురాలు అక్కడే ఉన్న ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందికి కంప్లైంట్ చేయగా బస్సును అక్కడికక్కడే ఆపి ఆర్టీసీ సిబ్బంది బస్సులోకి ఎక్కి దొంగలించబడిన చరవాణీని దొరకబట్టి ప్రయాణికురాలికి అప్పగించడం జరిగిందని తనకు సాయం చేసిన సెక్యూరిటీ సిబ్బంది రజినీకాంత్ కంట్రోలర్ రోహిత్ బాధితురాలు ధన్యవాదాలు తెలిపారు.

# బకాయిలుగా ఉన్న బోధనా రుసుములను ఇప్పించాలి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజురియంబర్స్ మెంట్‌లను చెల్లించాలని ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ ఆర్డీవోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంత కళాశాలలు కేవలం ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలపై ఆధారపడి నడిపిస్తున్నవని, గ్రామీణ ప్రాంత కళాశాలలు ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తున్నవి, కాని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వలన నిరుద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి, అద్దె భవనాలకు కిరాయి ఇవ్వలేని సంక్షోభానికి యాజమాన్యాలు గురి అవుతున్నవన్నారు. గత సంవత్సరం అనగా 2023 ఆగస్టు, సెప్టెంబర్ నెలలో గత ప్రభుత్వం విడుదల చేసిన ఉపకార వేతనాల మంజూరు టోకెన్లు వచ్చి ప్రభుత్వం దగ్గర దాదాపు 600 కోట్లకు పైగా చిలుకు పెండింగ్‌లో ఉన్నవి, నేటికి వాటికి మోక్షం కలగలేదు. ఇంకా



మంజూరు కాని ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నవి, ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో కళాశాలల నిర్వహించలేని స్థితిలో ప్రైవేటు యాజమాన్యాలు ఉన్నవి, కొంత మంది యాజమాన్య మిత్రులు తట్టుకోలేని వారు గుండుపోటుతో మృతిచెందారు. మరికొంత మంది ఆత్మహత్యలకి పాల్పడ్డారు. దిక్కులేని పరిస్థితిలో ప్రైవేటు యాజమాన్యాలు నిరవదికంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలను మూసివేయాలని నిర్ణయించడం జరిగింది. కళాశాల బందు చేయడం భాదాకరమైన విద్యార్థులకు నష్టమైన తప్పని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నామని విద్యార్థులకు తల్లితండ్రులకు, తెలంగాణ ప్రజలకు విన్నవించుకున్నట్లు, తమ సమస్య పరిష్కారం కోసం తక్షణం సవందించి ప్రభుత్వానికి మా సమస్య లను తెలియపరచాలని తక్షణమే మా యొక్క గత మూడు సంవత్సరాల పెండింగ్‌లో బకాయిలను ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నామన్నారు. పాత బకాయిలను విడుదల చేసే వారికి మా నిరసనవి కొనసాగించగలమని నిర్ణయించుకున్నాము. తప్పని పరిస్థితిలో రాభోయే డిగ్రీ సెమిస్టర్, గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలను బహిస్కరించడానికి వెనుకాడబోమని తెలియజేస్తున్నాము కావున తమరు మా బాధను అర్థం చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

# మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు, అమరజీవి మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ(యూ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ నైజాం పరిపాలనలో ఖాసీం, రిజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ, వెట్టి చాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా మహిళలపై సాగిస్తున్న దారుణ అకృత్యాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ ఓంకార్ వీరోచితంగా పోరాడారన్నారు. ఆ మహనీయుడు స్ఫూర్తితో నేటితరం ఉద్యమాలకు సిద్ధం కావాలని 16వ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఈ నెల 17 నుంచి 31 వరకు సభలు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత ఈ నెల 17న మచ్చాపురం వద్ద నిర్మించిన ఓంకార్ భారీ స్థూపం వద్ద పెద్ద ఎత్తున వర్ధంతి సభ ప్రారంభమవుతుందని ఈ సభకు కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, సానుభూతిపరులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు కౌశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్రె సాంబయ్య, గ్రామ పార్టీ నాయకులు ఆకుల రాజేందర్, కౌశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్రె సాంబయ్య, గ్రామ పార్టీ నాయకులు ఆకుల రాజేందర్, కౌశెట్టి అన్నసూర్య, గుర్రం రవి, గ్రామస్తులు అనుముల వీరస్వామి, పెసరు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్కాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త



గ్రామాల్లో గుట్కాలు పాన్‌బార్‌లు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మంగళవారం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో స్వామిరావుపల్లె గ్రామంలో పాన్‌షాపులు, కిరాణం షాపులు తనిఖీ చేయగా 17600 విలువ గల గుట్కా ప్యాకెట్లు దొరికాయన్నారు. గుట్కాలను సీజ్ చేసి కిరాణం షాపు యజమానిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గొండి మండలంలో గుట్కా, గంజాయి, పీడీఎస్ బియ్యం విక్రయిస్తే వారిపై పీడీయాక్టు నమోదు చేస్తామన్నారు. పోలీసులు రంజిత్‌కుమార్, రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పూర్తి స్థాయి సబ్సిడీతో అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. నర్సంపేట మండలంలోని రాజేశ్వర్‌రావు పల్లె గ్రామపంచాయతీ శివారు రాంనగర్ గ్రామంలో ఉపాధిహ్హామీ పథకం పనుల పట్ల అవగాహన సదస్సు పంచాయతీ కార్యదర్శి రజియా అధ్యక్షతన మంగళశారం నిర్వహించారు. 2025- 2026 సంవత్సరం గాను గ్రామ పంచాయతీ పరిధిలో అవసరమయ్యే పలు రకాల పనులను గుర్తించారు. ముందుగా ఈజీఎస్ పథకంలో అమలవుతున్న 266 పనుల పట్ల ఉపయోగాలు వాటి వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడివో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈజీఎస్ పథకంలో అమలవుతున్న రైతు పథకాలైన మునగా, నిమ్మ, డ్రాగన్, ఫ్రూట్ తోటలు అలాగే మట్టి కుంటలు, ఫామ్ పాండ్స్ చేపల పెంపకం మట్టికట్ల, కొత్తబావులు, నీటి కుంటలు, సరిహద్దు కందకాలు, నాడెం కంపోస్టు, పండ్ల తోటలు, ఫామ్ ఆయిల్ తోటలు కొబ్బరి తోటలు, పశువుల పాక గొర్రెల షెడ్లు, కోళ్ల షెడ్లను ఉపయోగించుకోవడానికి అందుబాటులో ఉన్నాయని ఎంపిడివో వివరించారు. వీటిని గ్రామంలోని గ్రామాల్లోని అర్హత గల ప్రతి రైతు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో పలు ప్రాంతాలను ఎంపిడివో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, మండలంలోని చంద్రయ్యపల్లి, మహేశ్వరం, కమ్మపల్లి, గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు మాటేటి శ్రీను, సురేందర్, శ్రీనివాస్, గ్రామస్తులు ఐలయ్య, కృష్ణంరాజు, భూషబోయిన సురేష్, కీసరి చిరంజీవి, రంజిత్, అజయ్, కోటి, రాజేందర్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిద్దార్థలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో దేశ మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎస్సెస్సీలో విజ్డమ్ హైస్కూల్ క్యాడెట్ ప్రతిభ

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



కాకతీయ యూనివర్సిటీలో సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 9 వరకు జరిగిన ఎస్సెస్సీ క్యాంపులో పట్టణంలోని విజ్డమ్ హైస్కూల్‌లో ఎన్‌సిసి విభాగంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉప్పు హనీ కల్చరల్ విభాగంలో మంచి ప్రతిభను కనబరిచినందుకు ఈ నెల 16–25 వరకు సికింద్రబాద్‌లో జరుగనున్న ఇంటర్ గ్రూప్–1 జీసీ క్యాంపుకు ఎంపికైనట్లు విజ్డమ్ స్కూల్ డైరెక్టర్ అందర్ ప్రిన్సిపాల్ జావేద్ తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన తమ పాఠశాలకు చెందిన క్యాడెట్‌ను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఎన్సిసీ, ఏఎన్‌వో థార్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్ది పోలీసులపై చేసిన ఆరోపణలు సరికావు

-కాంగ్రెస్ నాయకుడు పాలాయి రవి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ పోలీసులు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదులు పట్టించుకుంటున్నారు టిఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోవడం లేదు అని చేసిన ఆరోపణలు ఏమాత్రం సరైనవి కాదని కాంగ్రెస్ నాయకులు పాలాయి రవి అన్నారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిన సంగతి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒకసారి గుర్తు చేసుకోవాలని మీ పార్టీకి ఏ పార్టీ వారైనా కాంగ్రెస్ వారైనా టిఆర్ఎస్ వారైనా ఇతర పార్టీ వారైన ఎదురు మాట్లాడితే వారిని రాత్రికి రాత్రే కాన్వాయ్‌లో తీసుకొని ఎక్కడకు తీసుకుపోతున్నారో కూడా తెలపకుండా వివిధ ప్రాంతాలకు తీసుకుపోయి వారిని చిత్రహింసలకు గురి చేసి భయభ్రాంతులకు గురి చేసిన సంగతి మీకు గుర్తుకు రాలేదా గ్రామాలలో చిల్లర రాజకీయాలు చేస్తూ చిల్లర పంచాయతీలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు వారి ఆగడాలు సాగడం లేదని పోలీసు వారిపై బురద జల్లి కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడం ఇంత వరకు కరెక్టు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి కార్యకర్త పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి వారి వినతులను పోలీసులకు విన్నవించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటే టిఆర్ఎస్ నాయకులను వెంటబెట్టుకొని పోయే పరిస్థితి ఉండేది కానీ ఇప్పుడు సామాన్య ప్రజలు సైతం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాళ్ల సమస్యలు పరిష్కరించుకుంటున్నారు అది జీర్ణించుకోలేని మాజీ ఎమ్మెల్యే పోలీస్ శాఖపై లేనిపోని నిందలు వేయడం ఎంతవరకు కరెక్టు బిఆర్ఎస్ నాయకులు ఇకనైనా ఈ పద్ధతి మార్చుకుంటే బాగుంటుందన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన నాలుగురికి జైలు

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన నలుగురు వ్యక్తులకు జైలుశిక్షను కోర్టు విధించినట్లు సిఐ రమణమూర్తి తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని వల్లబ్‌నగర్‌కు చెందిన చింతకింద సురేందర్, కొత్తగూడ ఓటాయికి చెందిన మాలోతు సంతోష్, సర్వాపురంకు చెందిన దార అరుణ్, ఇందిరా నగర్‌కు చెందిన ఎండి అహ్మద్‌లు ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా తనిఖీల్లో పట్టుబడ్డారు. స్థానిక మున్సిఫ్ కోర్టులో హాజరు పరచగా రెండవ అదనపు జుడిసియల్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ జైలు శిక్షతో పాటు రూ.1000 విధించినట్లు తెలిపారు.

# బాలికలు చదువులో రాణించాలి

**-జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య**

**-ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు**

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



బాలికలు చదువులో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేటి బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి సుభాష్ కాలనీ అంగన్వాడీ సెంటర్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిడబ్ల్యు మాట్లాడుతూ..ఆడపిల్లలపై ఉండే వివక్షత, హింస, బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని, మహిళలు నేడు పురుషులకు సమానంగా రాణిస్తున్నారని, ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురి చేయొద్దని, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన [illegible] ఉపయోగించుకోవాలని, 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే 1098 నెంబర్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అనూహ, అకౌంటెంట్ సురేష్, సూపర్వైజర్స్ అరుణ, రజిత, చైల్డ్ హెల్ప్లైన్ కో-ఆర్డినేటర్ తిరుపతి, కేస్ వర్కర్స్ కళావతి, సాయిరాం, అంగన్వాడి టీచర్ వసంత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ

**-జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



భారతదేశాన్ని గాలి కుంటు వ్యాధి హైద దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని జాతీయ పశు వ్యాధుల నివారణ పథకం కింద దేశవ్యాప్తంగా ప్రతి ఏటా రెండు సార్లు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోదక టీకాలు వేయాలని నిర్ణయించిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి అసోడా తెలిపారు. వారు మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి అనేది చాలా ప్రమాదకరమైనదని గాలికుంటు వ్యాధి అనేది సుక్ష్మక్రిముల ద్వారా సంభవిస్తుందని ఈ వ్యాధి గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలకు ఎక్కువగా సోకుతుందని ఈ వ్యాధికి సంబంధించిన పశువుల్లో మూతి కాళ్లకు పుండ్లు పుడతాయని తెలిపారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో మొదటి విడత టీకాలు వేసిన అధికారులు మంగళవారం నుంచి రెండో విడత టీకాలకు సిద్ధమయ్యారని, ఈ ప్రక్రియను బృందాలుగా పశు వైద్య సిబ్బంది వచ్చే నెల 14వ తేది వరకు కొనసాగిస్తారని ఈ క్రమంలో ప్రతి పశువుకి టీకావేసి చెవిపోగు చేస్తారు. ఈ చెవిపోగు నెంబర్ ప్రత్యేక యాప్లో నమోదు చేస్తారని జిల్లా పరిషత్ వైద్యాధికారి తెలపారు. గాలికుంటు వ్యాధి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని రైతులందరూ తమ పశువులకు విధిగా ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోదక టీకాలు వేయించాలని నెల రోజులపాటు కొనసాగే కార్యక్రమానికి పశువు పోషకులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## కొయ్యూరులో కార్డన్ అండ్ సెర్చ్

**-పాల్గొన్న కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి**

మల్హర్‌రావు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు గ్రామంలో మంగళవారం కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి సరియైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి ప్రజలతో మాట్లాడుతూ...ప్రజలు ముఖ్యంగా యువత గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రజలు గుడుంబా, తయారీ విక్రయాలకు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కలెక్టర్‌ని కలిసిన పలుగుల గ్రామస్తులు

కాళేశ్వరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామంలోని పలు అభివృద్ధి పనుల విషయమై మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను పలుగుల గ్రామానికి చెందిన పలువురు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. మద్దులపల్లి క్రాస్ నుండి కుంట్లం వరకు బీటీ రోడ్ మంజూరు గురించి వివరణ అడగగా 12 కోట్ల రూపాయలతో రోడ్డు మంజూరు అయ్యిందని, త్వరలోనే టెండర్స్ నిర్వహిస్తామని తాత్కలికంగా రోడ్డు మరమత్తులు చేపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పలుగుల గోదావరి వద్ద 100 మీటర్ల పుష్కర ఘాట్ మంజూరు చేయిస్తానని, పంటచేలలో త్రీఫేస్ కరెంటు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు విన్నవించగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనుల పైన సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు పలువురు గ్రామ ప్రజల తరుపునుండి కృతజ్ఞతలు తెలియజేశారు. మానేం మహేష్, ఒద్ది చంద్రయ్య, వడ్లకొండ సమ్మయ్య, మచ్చ వెంకటేష్, మచ్చ రాజయ్య, గారె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోజా పౌర్ణమి

కాళేశ్వరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో నేడు కోజగిరి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో రాత్రి తొమ్మిది గంటల నుండి 11 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

**-భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు**

**-చల్లగరిగలో రూ 2 లక్షల వ్యయంతో 20 కెమెరాల ఏర్పాటు**

**-గ్రామస్తులను అభినందించిన డీఎస్పీ**

**-మిగితా గ్రామాల ప్రజలు ముందుకు రావాలని పిలుపు**

చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలోని గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కమ్యూనిటి సీసీటీవీ కెమెరాలను డిఎస్పి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చల్లగరిగ గ్రామస్తులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా 20 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. నేరాల నియంత్రణ కోసం, అమాయకుల నిర్దోషితత్వాన్ని నిరూపించుటకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించేందుకు వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న సీసీటీవీ కెమెరాలను నిత్యం పనిచేసే విధంగా చూడాలని కోరారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ప్రధానంగా యువత సన్మార్గాన్ని ఎంచుకొని పయనించాలని, అసాంఘిక శక్తులకు లోను కావద్దని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు సహకరిస్తూ, జిల్లాను నేరాల నియంత్రణ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే బాధితులు నేరుగా స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదులు చేయాలని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. గ్రామాలలో గుడుంబా నియంత్రణ, మూఢ విశ్వాసాలపై ప్రజలకు యువత అవగాహన కల్పించాలని కోరారు. ప్రధానంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. చట్టాలకు ఎవరు అతీతులు కాదని, నేరం చేసిన వాడికి శిక్షలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలు ముందుకు రావాలని కోరారు. సిఐ మల్లేష్, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, శాఖాన్, ట్రైనీ ఎస్ఐలు మహేష్, రాజశేఖర్, కానిస్టేబుళ్లు నవీన్, నాగరాజు, గ్రామస్తులు కర్రె అశోక రెడ్డి, రాజిరెడ్డి, రాజు, సుధాకర్, నాగరాజు, కైలాసం, రాజేందర్, జంపయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

**-ఒకరికి 4రోజుల జైల్ శిక్ష, రూ. 1,000- జరిమానా**

**-మరొకరికి 2రోజులు జైలు శిక్ష,రూ. 1,000- జరిమానా**

కాటారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైల్ శిక్ష పడిన సంఘటన కాటారం మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెజిస్ట్రేటన రాంచందర్ రావు ఇద్దరు వ్యక్తులక శిక్ష విధించినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ మంగళవారం తెలిపారు. కాటారం గ్రామానికి చెందిన బొడ్డు శ్రీధర్‌కు 4 రోజులు జైలు శిక్ష రూ. 1,000/- జరిమానా, మహముత్తారం కనుకునూర్ గ్రామానికి చెందిన రేగా నాగభూషణ్‌కు 2రోజులు జైలు శిక్ష, రూ. 1,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. సదరు వ్యక్తులను పరకాల సబ్ జైలుకు పంపడం జరిగినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.



# జనమే బలం.. జనమే బలగం

**-నరేష్‌రెడ్డి సంతాపసభకు**

**-హాజరైన నవయుగ యూత్ క్లబ్ అధ్యక్షుడు**

మహబూబాబాద్,అక్టోబర్15,ప్రభాతవార్త: స్నేహయూత్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా మంగళవారం జరిగిన నరేష్‌రెడ్డి సంతాపసభకు నవయుగ యూత్ క్లబ్ అధ్యక్షుడు వంకాయలపాటి లెనిన్‌బాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30సంవత్సరాల క్రితం స్నేహయూత్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి అనేక మందికి సేవలందించారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నవయుగ యూత్‌క్లబ్ ఏర్పాటు చేసుకొని వారిని గౌరవ అధ్యక్షునిగా నియమించుకోవడం జరిగిందన్నారు. వారి సలహాలు, సూచనల మేరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం, క్రీడలతో పాటు పలు కార్యక్రమాలకు మేము ఆహ్వానించగానే మా మాట మన్నించి



రాజకీయంలో ఎంత బిజీగా ఉన్నా వచ్చి వారి అమూల్యమైన సలహాలు, సూచనలు చేసేవారన్నారు. రాజకీయంలో ఎలాంటి పదవులు లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సు కొరకు ఎల్లప్పుడు పాటుపడేవారని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూకల నరేష్‌రెడ్డి ప్రజాబలం ఉండి కూడా కొంతమంది రాజకీయ నాయకుల అణిచివేతకు గురై ఎలాంటి పదవులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి మంచి మనసున్న నాయకుడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయి ఉండి ఉంటే నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి కుటిల రాజకీయాల వలన కొంతమంది రాజకీయ నాయకులకు అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. రాజకీయంగా నూకల నరేష్‌రెడ్డితో ఎంతోమంది లబ్ధిపొంది చివరకు అతన్ని మోసం చేసిన నాయకులు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేష్‌రెడ్డి భౌతికంగా మన మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. నరేష్‌రెడ్డి ఆశయాలను వారి కుమారులు కొనసాగిస్తారని ఆకాంక్షించారు. నవయుగ యూత్ ఎప్పుడూ నరేష్ రెడ్డి తనయుళ్ల రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్నా వారి వెన్నంటూ ఉంటామని ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట క్లబ్ సభ్యులు వి.రామారావు, రాజేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ప్రసాద్, విజయపాల్, శ్రీనివాస్, రవి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**-సిడిపివో ఎల్లమ్మ**

మరిపెడ,అక్టోబర్15,ప్రభాతవార్త: అంగన్వాడి హెల్పర్ కుటుంబానికి అండగా ఉంటామని మరిపెడ ప్రాజెక్టు సిడిపివో ఎం.ఎల్లమ్మ అన్నారు. మంగళవారం మున్సి పాలిటి పరిధిలోని చోక్లతండా అంగన్వాడి కేంద్రంలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న గుగులోతు కాంతి(55)గుండెపోటుతో మృతిచెందడంతో ఆమె దహన సంస్కరణల నిమిత్తం వారి కుటుంబానికి రూ.10వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధైర్యపడొద్దని అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సకాలంలో అందేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు సంపూర్ణ, ఉమ, పుష్ప, కళమ్మ, జ్యోతి, పుల్లమ్మ, హెల్పర్లు మాధవి, సునిత తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**-జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్15,ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్‌కు గాను రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండలంలోని కురవి, శనిగపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, డిప్యూటి తహశీల్దారు జె.బుద్ధ, సొసైటి సిఈవో ప్రమోద్‌కుమార్, ఎఈవో సాయిప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

## నకిలీ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

**-ఏడిఏ శ్రీనివాసరావు**

బయ్యారం,అక్టోబర్15,ప్రభాతవార్త: రైతులకు నకిలీ పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేటలో పురుగుమందు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం, శ్రీదివ్య ఫెర్టిలైజర్, ఫస్టిసైడ్స్, కర్షక్రాంతి ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్, సాయిబాబా ట్రేడర్స్‌షాపులను సందర్శించి రిజిస్టర్‌లు, లైసెన్స్, ధరలపట్టికలను పరిశీలించారు. పిసిలు లేని షాపు యాజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆకస్మిక దాడులు నిత్యం నిర్వహిస్తూనే ఉంటామని షాపు యజమానులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏవో రాంజి, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి పథకానికి గడువు పొడిగింపు

మహబూబాబాద్,అక్టోబర్15,ప్రభాతవార్త: 2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకం గడువును ఈ నెల 29వరకు పొడగించినట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఇంచార్జ్ అధికారిణి పి.నర్మద మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకానికి అర్హులు తెలంగాణకు చెందిన ఎస్సి కులానికి చెందిన వారై ఉండాలని, సంవత్సర ఆదాయం 3లక్షలకు మించకూడదన్నారు. పి.జి చదవడానికి పోస్ట్‌గ్రాడ్యూవేషన్‌లో మొదటి మార్కులు ఉండాలని, కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే అర్హత ఉంటుందని, విదేవి విశ్వవిద్యాలయం నుండి అడ్మిషన్ పొంది ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని ఎస్సి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

బయ్యారం,అక్టోబర్15,ప్రభాతవార్త: మండలకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏపిజె అబ్దుల్‌కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వీరస్వామి అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలాం దేశానికి చేసిన సేవలను విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. ఎన్ఎస్ఎస్ పివో సంతోష్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ధ్వజస్తంభ పునఃప్రతిష్టమహోత్సవం

గార్ల, అక్టోబర్15 ప్రభాతవార్త: మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా స్వయంభుగా వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి నూతన ధ్వజస్థంభ పునఃప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయకార్యని ర్వహణ అధికారిణి ఆర్.సమత, అర్చకులు రామాయణం గోవిందాచా ర్యులు, అచ్యుతాచార్యులు తెలిపారు. ఉదయం నిత్యఆరాధన, అర్చనలు, సేవాకాలం, బాలభోగము, విశేషహోమములు, షోడసన్యాస, తత్వన్యాస కలన్యాస ప్రాణప్రతిష్ట హోమములు, మహాపూర్ణాహుతి, గర్తన్యాసము, రత్నన్యాసము. ఉ.గం.8:15లకు శ్రీపాంచరాత్రాగమ శాస్త్రవిధి విధానాముగా భగవద్రామానుజ, సాంప్రదాయ సిద్ధంగా శ్రీవేటవెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతా చార్యులు బృందం, యాదాద్రి ప్రధానార్చకులు డా.లక్ష్మీనరసింహాచార్యులు వారిచే అత్యంత శక్తివంతమైన యంత్రప్రతిష్ట, అష్టబంధనం, ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ట, మహాకుంభాభిషేకము, దిష్టికుంభము, శాంతి కళ్యాణం, నైవేద్యం, మహాఅన్నదానము, ఋుత్విక్ సన్మానం జరుగునని తెలిపారు. ఇల్లందు శాసనసభ్యులు కోరంకనకయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్,లు ముఖ్య అతిధులుగా ప్రతిష్ట మహోత్స వానికి హాజరుకానున్నారు. భక్తులు సమయమునకు విచ్చేసిస్వామివారి కృపాకటాక్షములు పొందగలరని కోరారు.

## ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-మహాధర్నాను విజయవంతం చేయాలి**

మహబూబాబాద్,అక్టోబర్15,ప్రభాతవార్త:



ఎన్‌హెచ్ ఎంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఎన్‌హెచ్ఎం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, రుక్సుద్దీన్‌లు కోరారు. మంగళవారం సంబందిత వినతిని జిల్లా డియంహెచ్‌వో కార్యాలయంలో అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నేడు హైదరాబాద్‌లోని కోఠిలో మహాధర్నా ఏర్పాటు చేయడం జరిగిందని అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం ఈ క్యాడర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వారికి పనికి తగిన వేతనాన్ని అందించాలని, హెల్త్‌కార్డులు, హెల్త్ ఇన్సూరెన్స్‌లు అమలు చేయాలన్నారు. నాల్గొవ సిబ్బందికి కనీస వేతనం 26వేలు వెంటనే ప్రకటించాలన్నారు. మహిళా ఉద్యోగినిలకు వేతనంతో కూడిన 180రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10నెలలు కావోస్తున్నా ఇప్పటివరకు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. అందరికి 510జీవోను అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఏడు నెలల పిఆర్‌సి బకాయిలను చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించి కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వసంత, సామిత్, రవి, రాజ్‌కుమార్, నీలిమ, అశోక్, ఉమాకర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకుల పంపిణీ

బయ్యారం,అక్టోబర్15,ప్రభాతవార్త: ఎన్‌జీవోస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో బయ్యారం గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యవసర వస్తువులను మాజీ ఉపసర్పంచ్ కవిత–సంపత్‌యాదవ్ దంపతులు మంగళవారం పంపిణీ చేశారు. రామచంద్రాపురం మాజీ ఎంపిటిసి మంగీలాల్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లతీఫ్, చంద్రకళ, కుమార్, వీరన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి దేవస్థానానికి పాదయాత్ర

*దంతాలపల్లి,అక్టోబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని ఆగాపేట గ్రామానికి చెందిన నూకల గౌతంరెడ్డి శ్రీయోగినంద లక్ష్మినరసింహాస్వామి దేవస్థానం కమిటీ చైర్మెన్ ప్రతి సంవత్సరం అక్టోబర్ మాసంలో శ్రావణ పూర్ణిమ పర్వధినంను పురష్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానంనకు పాదయాత్రగా బయలుదేరుతారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం శ్రావణ పూర్ణిమ పర్వధినంను పురష్కరించుకుని మంగళవారం పాదయాత్రగా ఆరోసారి బయలుదేరి నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చేరుకున్నారు. ఈ పాదయాత్రలో ఆయన వెంట దుండి సోమయ్య, గుండ్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న సాగునీరు

### ఆకేరువాగు పంట కాలువకు గండి

*చిన్నగూడూరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆకేరువాగు పంట కుడి కాలువ తెగిపోవడంతో సాగునీరు వృధాగా పోతుంది. ఈ ప్రధాన కుడి కాలువ నుండి విస్సంపల్లి గ్రామ పంటపొలాల వరకు సాగునీరు అందుతుంది. కాలువకు గండి పడడంతో చెక్‌డ్యామ్‌లో ఉన్న నీరు వృదాగా పోతుందని ఇలా కొంతకాలం పోతే చెక్‌డ్యాం ఏడారిగా మారి పంటలకు సాగునీరు అందకుండా పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాంలో నీరు ఖాళీ అయితే భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాధం ఉందని వెంటనే సంబందిత అధికారులు స్పందించి కాలువకు పడిన గండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## నేటి నుండి పశువులకు టీకాలు

*ఇనుగుర్తి,అక్టోబర్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పశువైద్యశాలలో మూడు నెలల పైబడిన దూడలకు, గెదెలకు, ఆవులకు నేడు 16అక్టోబర్ నుండి నెలరోజులపాటు నిరంతరాయంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరుగుతుందని స్దానిక పశువైధ్యాధికారి రవీందర్ తెలిపారు. ఈ సందర్బంగా విలేకరులతో మాట్లాడుతూ.... మండలంలోని వివిధ గ్రామాల రైతులు గమనించి తమతమ దూడలకు, గెదెలకు, ఆవులకు టీకాలు వేయించుకునే విదంగా అప్రమత్తం కావాలని తెలిపారు.

## పోయిన రెండు మొబైల్ ఫోన్‌ల అప్పగింత

*చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

మండలంలో పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్‌లను కనుగొని ఎస్సై శ్రావణ్ కుమార్ మంగళవారం బాధితులకు అప్పగించారు. మండల కేంద్రానికి చెందిన టేకు లక్ష్మయ్య, బుచ్చినిపర్తి గ్రామానికి చెందిన గుండావేటి రాజిరెడ్డి రెండు మొబైల్ ఫోన్లు పోయినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోయిన మొబైల్ ఫోన్లను పోలీస్ సిబ్బంది కోమల, మమత, లాల్ సింగ్‌లు సిఈఆర్ఐ పోస్టల్ ద్వారా కనుగొని బాధితులకు ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

*చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌ను నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ముందుగా పోలీస్ సిబ్బంది ఏసిపిని స్వాగతిస్తూ గౌరవవందనాలు సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో సలహాలు సూచనలు ఇస్తూ చట్ట ప్రకారం వ్యవహరించారన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నిఘా కొనసాగించాలన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చంద్రమోహన్, ఎస్ఐ రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా సేవలు మరువలేము

*దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



ప్రముఖ వ్యాపార దిగ్గజం గొప్ప మానవతా వాది ఉన్నత శ్రేణి మహనీయుడు రతన్‌టాటా అని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉన్నత శ్రేణి మహనీయుడు శ్రీరతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్‌టాటా ఎన్నో సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒలిగె నర్సింగరావు, లింగారెడ్డి, పెండ్లి వెంకటేశ్వర్లు, యాదవరెడ్డి, శివాజి, కొత్తకొండ రవివర్మ, కోరె రాజేష్, అజ్మీర తిరుపతి, బండారి ప్రకాష్, కూచన నాగరాజు, మల్లేష్, హరీష్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ నర్సంపేట ఏడీ బీఎన్ రెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాది టీకాల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా 162 పశువులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులకు వ్యాదులు సోకకుండా చూసుకోవాలన్నారు. పశు సంపదను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి శారద, ఎం.ఎ.గఫర్, బీఎల్‌వో కుమార్, గోపాలమిత్రుడు అక్బర్‌పాషా, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌ఇండియాలో 48వ ర్యాంకును సాధించిన తిమ్మంపేట విద్యార్థి

*దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన మోడెం విక్రమ్ అనే విద్యార్థి సోమవారం విడుదలైన సీఐఎస్ఆర్ నెట్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఫలితాల్లో ఆల్ ఇండియాలో 48వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా పలువురు విక్రమ్‌ను అభినందించారు. రిసెర్చ్ స్కాలర్‌గా చేరి రసాయన శాస్త్రంలో సైంటిస్ట్‌గా ఎదగాలని నా ఆకాంక్ష అని విక్రమ్ తెలియజేశారు.

# తొర్రూరు వార్త

## అంకితభావంతో విదులు నిర్వర్తించాలి : విద్యుత్ ఏఈ సిందు

*నెల్లికుదురు,అక్టోబర్ 15, ప్రభాతవార్త*



విద్యుత్ సంబందిత విదులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని నెల్లికుదురు సెక్షన్ విద్యుత్ ఏఈ సిందు సిబ్బందికి సూచించారు. మండలంలోని వివిద గ్రామాలకు సీనియర్ లైన్ ఇన్సుపెక్టర్‌గా, లైన్‌మెన్లుగా బదిలీల్లో బాగంగా మండలానికి విచ్చేసిన క్రమంలో మంగళవారం సీనియర్ లైన్ ఇన్సుపెక్టర్‌గా డోలీ వెంకటస్వామి, లైన్‌మెన్‌గా బైరుపాక వెంకన్న విధుల్లో చేరగా వారికి సంబందిత పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐన్‌టియూసీ...327 జిల్లా అద్యక్షులు వడాల శ్రీనివాస్, తొర్రూరు డివిజన్ కార్యదర్శి వీరసోములు లైన్ ఇన్సుపెక్టర్, కార్యనిర్వాహక కార్యదర్శి పసుపులేటి మధు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుత్న వ్యక్తి రిమాండ్ : ఎస్సై చిర్ర రమేషబాబు

*నెల్లికుదురు,అక్టోబర్ 15, ప్రభాతవార్త*



పగటి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేషబాబు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పగటి సమయాల్లో ఇంట్లో ఎవ్వరులేనిది చూసి ఇంటి తాళాలు పగులగొట్టి నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లి, ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం, తొర్రూరు మండలం సోమారం, దుబ్బతండా గ్రామాల్లో పగటి దొంగతనాలకు పాల్పడుతున్న బానోతు నవీన్ తొర్రూరు మండలం సోమారం కుంట తండా శివారు తుల్స్య తండా చెందిన వ్యక్తిని పట్టుకుని అతని వద్దనున్న ఐ..ఫొన్‌తోపాటు యమహా బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## పూర్వ విద్యార్ధి ఆర్ధిక సహాకారం రూ.10వేలు

*నెల్లికుదురు,అక్టోబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023..24 10వ తరగతి బ్యాచ్‌కి చెందిన కమటం ఐశ్వర్య తండ్రి క్రిష్ణ తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధిని కాంక్షించి రూ.10వేలు ఆర్ధిక సహాకారం అందించి పాఠశాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం రాందాస్ పూర్వ విద్యార్ధిని ఐశ్వర్యను అభినందించడంతోపాటు ఐశ్వర్యను ఆధర్శంగా తీసుకుని పుర ప్రముఖులు, పూర్వ విద్యార్దులు పాఠశాల అభివృద్ధిలో బాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# తాళం వేసారు...తిరిగి తీసారు

## ఎంజెపి భవన యజమాని నిరసన
## గంటన్నర పాటు అంతరాయం

గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



పది నెలలుగా ప్రభుత్వం నుండి తనకు అద్దె డబ్బులు రావడంలేదని ఆరోపిస్తూ మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల విద్యాలయ భవన సముదాయ యజమాని గురుకులం మెయిన్ గేట్‌కు తాళం వేసి నిరసన తెలిపారు. మహబూబాబాద్ శివారులోని గుమ్మడూరుకు చెందిన ఈ గురుకుల విద్యాలయం అక్కడ భవన సముదాయ సౌకర్యం లేక గత కొన్ని సంవత్సరాలుగా మర్రిమిట్ట శివారులోని ఓ ప్రైవేటు భవన సముదాయంలో నిర్వహిస్తున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు నిర్వహిస్తున్న ప్రైవేటు భవనాలకు అద్దెచెల్లింపులు గత కొన్ని నెలలుగా నిలిచిపోయాయని ఆరోపిస్తూ గురుకులాల ప్రైవేటు భవన యాజామాన్య సంఘం ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ భవన సముదాయాలకు తాళాలు వేయాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు మర్రిమిట్ట శివారులో ఎంజెపి గురుకులం నిర్వహిస్తున్న ప్రైవేటు



భవన సముదాయ యజమాని మోత్కూరి నితిన్ మంగళవారం ఉదయం గురుకులం మెయిన్ గేట్‌కు తాళం వేసారు. దసరా సెలవుల తర్వాత పాఠశాలలు మంగళవారం పునఃప్రారంభం కాగా బాలికలు రానప్పటికీ సిబ్బంది హాజరయ్యారు. గేటుకు తాళం వేయడంతో వారంతా బయట రోడ్డు పక్కన ఉన్న ఓ షెడ్ కింద ఉండిపోయారు. గురుకులానికి పాలకుర్తి నుండి విచ్చేసిన ఒకే ఒక బాలిక ఈ తంతు చూసి తిరిగి ఇంటికి వెళ్లిపోయింది. ప్రిన్సిపాల్ రాధిక కొంత ఆలస్యంగా గురుకులం వద్దకు చేరుకోగా ఆ తర్వాత గేటుకు తాళం వేసిన పరిస్థితిపై ఆర్సీఓతో ఆమె మాట్లాడారు. ఆ తర్వాత గురుకులాల సంస్థ కార్యదర్శి హామీ మేరకు నిరసన విరమించుకుంటున్నట్లు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు సమాచారం ఇవ్వడంతో నితిన్ గేట్ తాళం తీసారు. ఈ తంతు కారణంగా గంటన్నర పాటు గురుకులం నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా నితిన్ మాట్లాడుతూ తమ సంఘం పిలుపు మేరకే గేట్‌కు తాళం వేయడం జరిగిందని, నాలుగు రోజుల్లో అద్దె బకాయిలు క్లియర్ చేస్తామని గురుకులాల కార్యదర్శి హామీ ఇచ్చిన క్రమంలో తిరిగి తమ నిరసనను విరమించుకున్నామని తెలిపారు. తమకు పది నెలల అద్దె డబ్బులు బకాయి ఉన్నట్లు ఆయన తెలిపారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

స్థానిక అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత భారత రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఆరోజు ఉదయమే మైదానంలో వాకింగ్ పూర్తయిన తర్వాత బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేయగా సభ్యులందరూ నివాళులర్పించారు. అబ్దుల్ కలాం అమర్ రహే అంటూ నినదించారు. అబ్దుల్ కాలం రాష్ట్రపతిగా, సైంటిస్ట్‌గా దేశానికి అందించిన సేవలను, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన తీరును కొనియాడారు. ఆయన స్పూర్తితో యువత సన్మార్గాలవైపు ముందడుగు వేయాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో ఏర్పడిన వాకర్స్ అసోసియేషన్‌కు అబ్దుల్ కలాం



పేరు పెట్టుకోవడం తమకెంతో గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం స్థానిక సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూక్య బాలు, పెనుక ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, ఉపాధ్యక్షుడు బానోతు లక్ష్మణ్, కోషాధికారి బత్తుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వాంకుడోతు గోపినాథ్‌లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓంకార్ వర్ధంతి సభకు తరలిరావాలి

కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఈనెల 17న మచ్చాపూర్‌లో నిర్వహిస్తున్న దివంగత ఎంసిపిఐయు వ్యవస్థాపక అధినేత, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ వర్ధంతి సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న కోరారు. ఈమేరకు మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిజాం పాలనలో కొనసాగిన దోపిడి, వెట్టి చాకిరి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడిగా ఓంకార్ నిలిచారన్నారు. భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో ఓంకార్ కీలకపాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా పని చేసిన ఓంకార్ అసెంబ్లీ టైగర్‌గా పేరు తెచ్చుకున్నాడన్నారు. పేద బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచి



పోరాడిన ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ఈనెల 17 నుండి 31 వరకు నిర్వహించనున్న కార్యక్రమాలను తొలిరోజు మచ్చాపురం లోని ఓంకార్ 125 అడుగుల స్థూపం వద్ద ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు దారావత్ రమేష్, సీతారాములు, ఎఐసిటియు నాయకులు వేల్పుల వెంకన్న, దారావత్ వీరన్న, కరుణాకర్, పుల్లయ్య, వెంకన్న, ఈసు పాల్గొన్నారు.

# ధాన్యం కొనగోలు కేంద్రం ప్రారంభం

గంగారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో జిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాము, జిసిసి మేనేజర్ దేవినాయక్‌లు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధరలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్క యాకయ్య, ఈసం స్రవంతి, దుర్గం కృష్ణ, మేడ లక్ష్మణ్‌రావు, చెన్నూరి వెంకన్న, సమ్మయ్య, మల్లేష్, మహేందర్ పాల్గొన్నారు.



# వివేకవర్ధినిలో కలాం జయంతి

కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



దివంగత భారత రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను కేసముద్రంలోని వివేకవ ర్ధిని పాఠశాలలో మంగళ వారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలాం చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళ ులర్పించారు. పాఠశాల కరస్పా ండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ మా ట్లాడుతూ భారత క్షిపణి పితామహుడు, మిస్సైల్ మాన్‌గా పిలుచుకున్న కలాంను దేశం భారత రత్న అవార్డుతో గౌరవించిందన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండని పిలుపునిచ్చిన కలాం స్పూర్తితో విద్యార్థులు తమ బంగారు భవిశ్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# పురుగుల మందు తాగి ఆత్మహత్య

కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని మహమూద్‌పట్నం గ్రామానికి చెందిన ఏశబోయిన లింగయ్య (53) మంగళవారం తన ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. కొద్దిరోజలుగా అనారోగ్యంతో భాధ పడుతున్న లింగయ్య ఆ భాధ తట్టుకోలేక మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగులమందు తాగాడని వెంటనే అతనిని వైద్య చికిత్సకై మహబూబాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి కొడుకు ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రమాదవశాత్తు మహిళా కానిస్టేబుల్ మృతి

నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై ఓ మహిళా కానిస్టేబుల్ చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన జోరుగ కుమారస్వామి కూతురు దరణి(25) గత కొంత కాలంగా కానిస్టేబుల్ వృత్తిని కొనసాగిస్తూ నల్లబెల్లి పోలీ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తుంది. ఈ నేపథ్యంతో ఆదివారం తన పోలీస్ క్వాటర్‌లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకోగా ఆ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమణించిన తోటి పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం పోలీస్ వాహనంలో ఎంజిఎంకు తరళించారు. ఆమె పరిస్థితిని గమణించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరళించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందగా మృతురాలు సోదరుడు జోరుగ వంశి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సీఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు. **-మండల కేంద్రంలో అలుముకున్న విషాదచాయలు....**

కర్తవ్య నిర్వాహణలో మండల ప్రజలతో కలిసికట్టుగా ఉంటూ సోదరిభావంతో తలలో నాలికలా ఉన్న దరణి ప్రమాదవశాత్తు మృతిచెందడంతో మండలంలో విషాదచాయలు అలుముకున్నాయి. దరణి 2020 సంవత్సరం కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించి మొదటి పోస్టింగ్ పరకాల పట్టణంలో విధులు నిర్వహించగా రెండో పోస్టింగ్ నల్లబెల్లిలో విధులు కొనసాగించింది. ఆమె మృతిపట్ల తోటి పోలీసులు సైతం కన్నీటి పర్యాంతమయ్యారు.

# మనస్థాపం చెంది యువకుడు మృతి

నెక్కొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మనస్థాపం చెందిన ఓ యువకుడు గడ్డి మందు తాగి మృతిచెందిన సంఘటన మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దసరా పండుగ సందర్భంగా అపలరావుపేట గ్రామంలో కొంత మంది వ్యక్తులు మచ్చ పృథ్వి, తాళ్ల సతీష్, ఈసంపెల్లి ప్రవీణ్, కొయ్యాల సతీష్, తాళ్ల శ్రీను, జిల్లా సుమన్, కొయ్యల సుమన్, చింటు అనే కొంత మంది యువకులు బూరపాటి గణేష్(22) అనే విద్యార్థిని కొట్టగా మనస్థాపం చెందిన గణేష్ వారి ఇంటి స్లాబుపై గడ్డి మందు త్రాగాడు. ఆ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులకు చెప్పగా వెంటనే వారు గణేష్‌ని హనుమకొండలోని చక్రవర్తి హస్పిటల్‌లో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మృతుడి తల్లి రుపాటి కృష్ణవేణి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**కురవి,అక్టోబర్15,ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాదుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆశ్రమ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, బలపాల గ్రామంని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా సెలవులు ముగిసినందున విద్యార్థిని విద్యార్థులు హాస్టళ్లకు తిరిగి వస్తున్న క్రమంలో తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర అన్ని సౌకర్యాలు సిద్దంగా ఉంచాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీజనల్ వ్యాదులకు సంబందించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి ఔట్‌పెషంట్స్, ఇన్‌పెషంట్స్ వివరాలను సేకరించాలన్నారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు శ్యామ్, మామ్ వారికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని విలేజ్ హెల్త్ ప్రొగ్రాం నిర్వహించి గ్రామాల్లో ఆరోగ్యం,పరిశుభ్రత, పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు పాఠశాలలు, వసతిగృహాలు తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికలను సమర్పించాలన్నారు.



# నరేష్‌రెడ్డి మృతి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు

## -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మరిపెడ,అక్టోబర్15,ప్రభాతవార్త:**

స్నేహయూత్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి మృతి డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం లోని ఏరువాక వ్యవసాయక్షేత్రంలో నరేష్‌రెడ్డి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎంపిలు రఘురాంరెడ్డి, బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శంకర్‌నాయక్, మాజీ ఎంపి కవిత, రాజకీయ ప్రముఖులు, ముఖ్య నాయకులు, అభిమానులు వంకాయలపాటి రామారావు, శ్రీను, లెనిన్, కార్యకర్తలు ఉన్నారు.



# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి....

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి**

పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్జికారుకలన ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93వేల ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఐదు పత్తి మిల్లులు ఉన్నాయని రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25వ తేది వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 09 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలను స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాదాలు జరుగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. కొటల్లి యాప్‌ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతు ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మర్కెటింగ్ అధికారి కనక శేఖర్, అదనప్జు ఎస్పీ బోనాల కిషన్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సందాన్, సహకార అధికారి వాల్యా నాయక్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏలో చేర్చాలి

## -శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్

**మరిపెడ,అక్టోబర్15,ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏకు మార్చాలని శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్ అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు



మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బిసి కుల గణన మొదలు పెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్‌లందరు తప్పకుండా తమపేర్లను విదిగా నమోదు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి గణన చేయడం సహసోపేత నిర్ణయమని దీన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభా ప్రాతిపదికన పదవులు లేకుండా రోజురోజుకు అట్టడుగు స్థాయికి పడిపోతున్నారని వారు అన్నారు. అట్టడుగున ఉన్న, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకోవాడానికి బిసి కుల గణన ఉపయోగపడుతుందని అన్నారు. ముదిరాజ్‌లో బిసి డిలో ఉండడం వలన విద్యా, ఉద్యోగాలకు నోచుకోలేకపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, రమేష్, రాంభద్రం, పెద్ది సైదులు, బయ్య ఉపేందర్, రాములు, ఆంజనేయులు, జిల్లాయూత్ ఉపాధ్యక్షులు రమేష్, కేశవ్, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ కౌన్సిలింగ్

## - కౌన్సిలింగ్ తీరునుపరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. 2024డీఎస్సీ ద్వారా



నియామకమైన ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌ను మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి పరిశీలించారు. కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు అదనపు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం జిల్లా వ్యాప్తంగా 197మంది ఉపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఉపవిద్యాశాఖ అధికారి శ్రీధర్, విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, గౌసియాబేగం, రామరాజు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

